గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 13 సంచిక: 311 :: హైదరాబాద్ 13-12-1960 మంగళవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

అమెరికా కొత్త విదేశాంగమంత్రి డీన్ రస్క్

స్టీవెన్సన్, చెస్టర్ బౌల్స్‌కు యితరసదస్యులు

పాల్మ్‌బీచ్, డిసెం 12: అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికయిన జాన్ కెన్నెడీ తన పరిపాలనలో విదేశాంగ మంత్రిగా డీన్ రస్క్‌ను నియమించాడు. రస్క్ రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ అధిపతి. లోగడ ట్రూమన్ ప్రభుత్వంలో విదేశాంగ శాఖ ఉపమంత్రిగా పనిచేసినాడు. అడ్లాయ్ స్టీవెన్సన్‌ను ఐక్యరాజ్యసమితిలో అమెరికా రాయబారిగా, చెస్టర్ బౌల్స్‌ను విదేశాంగ శాఖ సహాయ మంత్రిగా నియమించారు. కెన్నెడీ విలేఖర్లగోష్ఠిలో యీమూడునియామకాల్ని ప్రకటించినప్పుడు రస్క్‌మాత్రమే పక్కనే ఉన్నాడు.

మధ్యప్రదేశ్‌లో స్త్రీలసంఖ్య తక్కువ!

భోపాల్, డిసెంబర్ 12

మధ్యప్రదేశ్‌లో ఈసువత్సర ప్రారంభంలో నిర్వహించబడినజనాభా లెక్కల ప్రకారం వెయ్యి మంది పురుషులకు 950 మంది స్త్రీలు ఆరాష్ట్రములో ఉన్నట్లుతేలింది. 1951 లో వెయ్యిమంది పురుషులకూ 967 గురు స్త్రీలు ఉన్నట్లు అప్పటి జనాభా లెక్కల్ని బట్టి తేలింది. ప్రస్తుతం రాష్ట్రములో పురుషులు 14,378,023 మంది, స్త్రీలు 13,540,295 మంది ఉన్నారు. పట్టణ జనాభా 48 శాతం, గ్రామీణ జనాభా 19 శాతం పెరిగినవి.

లుముంబాతోసహా రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయాలి

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలు

పార్టీ ప్రాతిపదికపై పోటీ చేయరాదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ నిర్ణయం

సంస్థలో ఐక్యతను సాధించగలనని శ్రీ పళ్ళంరాజు

హైదరాబాద్, డిసెం 12

తెలంగాణలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో పార్టీ ప్రాతిపదికపై పోటీచేయరాదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నేటి సాయంత్రం నిర్ణయించినది.

తెలంగాణలోని 1158 గ్రామపంచాయతీలకు ఎన్నికలు 1960 డిసెంబర్ 17 నుండి 1961 ఫిబ్రవరి 17 తేదీలోగా జరుగుతాయి.

తెలంగాణలో మినహా పంచాయతీ ఎన్నికలలో పార్టీ ప్రాతిపదికపై పోటీచేయరాదని లోగడ కార్యవర్గం నిర్ణయించినది. తెలంగాణలో జిల్లా కాంగ్రెసు కమిటీలు ప్రదేశ్ కాంగ్రెసునుండి అనుమతిని పొందిన తర్వాత పోటీచేయవచ్చునని నిర్ణయించబడింది.

రాష్ట్రమంతటా గ్రామపంచాయతీ ఎన్నికల విషయమయి ఏకీకృతమైన విధానం ఉండాలని సంస్థలోని అధిక సంఖ్యాకులు అభిప్రాయ పడినందున లోగడ నిర్ణయాన్ని పునః పరిశీలించి ఆవిధంగా నిర్ణయించినట్లు ప్రదేశ్ కాంగ్రెసు ప్రతినిధి వివరించారు.

అటవీ మంత్రి శ్రీ రామ కిష్ణ పూడి పళ్ళంరాజు ప్రదేశ్ కాంగ్రెసుఅధ్యక్ష పదవిని స్వీకరించిన తరువాత జరిగిన కార్యవర్గ ప్రథమ సమావేశం యిది. ఈసమావేశంలో ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు, కాంగ్రెసు శాసనసభా పార్టీ కార్యదర్శులు, తెలంగాణ ప్రాంతీయ సంఘాధ్యక్షుడు, డా॥ ఎం. చెన్నారెడ్డి కూడ పాల్గొన్నారు.

సమావేశానంతరం శ్రీపళ్ళంరాజు విలేఖర్లతో ముచ్చటిస్తూ సంస్థలో ఐక్యతనుసాధించగలననే విశ్వాసంతనకున్నదన్నారు. దీనికి కొంత కాలం పడుతుందన్నారు.

మీరు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికైన తరువాత కూడ ఐక్యఫ్రంట్ యింకా పనిచేస్తున్నదేమిటి? అని విలేఖర్లు ప్రశ్నించగా శ్రీ పళ్ళంరాజు యింకా దురభిప్రాయాలు, అనుమానాలు ఉన్నవారు కొందరున్నారని చెప్పారు. ఈ భావాలు ఒక్కరోజులో సమసిపోనంత తీవ్రమైనవి కావాల్సాయి. ఒకరికొకరు అవగాహన చేసుకోడానికి కొంత కాలంపడుతుంది. పరస్పర విశ్వాసాన్ని కలిగించేటట్లు వ్యవహరించడం ద్వారానే అది సాధ్యమౌతుందని ఆయనన్నారు.

.....

క్రిమినల్ చట్టం సవరణ

త్వరలో బిల్లును తేనున్నట్లు హోంమంత్రి పంత్ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెం 12

దేశభద్రతకు, రక్షణకు హానికరమైన విధంగా భారతదేశం సరిహద్దులను లేదా సమగ్రతను గురించి వివాదాలను లేవనెత్తే వ్యక్తులను శిక్షించడానికి, ఇందుకు సంబంధించిన ఇతర విషయాలకూ అవకాశం కల్పిస్తూ, క్రిమినల్ చటాన్ని సవరించేందుకు ప్రభుత్వం వీలైనంత త్వరలో పార్లమెంటు ఎదుట బిల్లును ప్రతిపాదిస్తుందని కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ జి. బి. పంత్ లోకసభలో యీవేళ శ్రీ రాజేంద్రసింగ్ ఎస్. ఎమ్. జెనర్జీ రామకృష్ణ గుప్త, రామేశ్వర తాంతియా, రఘునాథ్‌సింగ్, హేంచారు హాలు అడిగిన ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

ముగ్గురు ప్రయాణం చేయవీలయ్యే స్కూటాకార్

లండన్, డిసెం 12

యార్క్‌షైర్‌లోని ఓ ఇంజనీరింగ్ సంస్థ కొత్తమాదిరి స్కూటాకార్ తయారు చేసింది. ఇద్దరు పెద్దలూ, ఓ పిల్లవాడూ - మొత్తంముగ్గురుప్రయాణీకులు కూర్చోవచ్చు. నడిపేవాడికి వేరే ఎత్తయిన సీట్ ఉంటుంది. ఆ సీటు వెనుకనే ప్రయాణీకులుకూర్చునే సీటు సులభంగా లోపలికి వెళ్ళడానికీ బయటికి రావడానికీ త్రోవలుంటయ్. "స్కూటాకార్ డీలక్స్" అనిదీనిపేరు. ముగ్గురుకూర్చునేసౌకర్యమే ఇందులో కొత్తది. మిగతా భాగాలన్నీ మామూలు స్కూటాకార్ భాగాల మాదిరిగానేఉంటయ్. అయితే చెమట పొయ్యకుండా "ఫ్యాన్" ఉంటుంది. ఇంజను విద్యుచ్ఛక్తితోనే యీ పంకా కూడా పనిచేస్తుంది.

.....

నౌకాదళ వారోత్సవాలు

న్యూఢిల్లీ, డిసెం 11

ఈసారి నౌకాదళ వారోత్సవాలు నేటినుంచి ప్రారంభం అయినాయి. నౌకాదళ దినోత్సవం డిసెంబరు 15 గురువారంనాడు జరుగుతుంది. బొంబాయి, కొచ్చిన్; విశాఖపట్టణం వంటి అన్ని ముఖ్య నౌకాదళ స్థావరాలలోనూ కవాతులు, దీపాలంకరణలు యింకా ఇతర వేడుకలు జరపడానికి ఏర్పాట్లుచేశారు.

న్యూఢిల్లీలో నౌకాదళ ప్రధాన కార్యాలయంఉంది. ఇక్కడఅడ్మిరల్ భవనంలో నౌకాదళ దినోత్సవము నాడు విందు జరుగుతుంది. నౌకాదళాధిపతి వైస్‌అడ్మిరల్ ఆర్. డి. కటారీ డిసెంబరు 15వ తేదీన ఆకాశవాణిద్వారా ప్రత్యేక ప్రసంగము చేస్తారు.

న్యాయపంచాయతీల నిర్వహణ

న్యూఢిల్లీ, డిసెం 12

గ్రామప్రాంతాలలో న్యాయ పంచాయతీల నిర్వహణను పరిశీలించే నిమిత్తం నియమించబడిన కేంద్ర బృందం ఈ రంగంలో అనుభవంవున్న వ్యక్తులను సంస్థలను సూచనలను పంపవలసిందిగా కోరింది.

కోరినవారు 1960 డిసెంబరు 31వ తేదీలోగా ఈ చిరునామాకు తమ సూచనలను పంపవచ్చును:- సెక్రటరీ, స్టడీటీమ్ ఆన్ పంచాయత్‌కోర్టు, లెజిస్లేటివ్ డిపార్టుమెంటు మినిస్ట్రీ ఆఫ్ లా, న్యూఢిల్లీ.

తెలంగాణఉపాధ్యాయులకు కొత్తస్కేళ్లు

ఆర్థికమంత్రి ప్రకటనకు ఉపాధ్యాయ సంఘ హర్షం

హైద్రాబాద్, డిసెం 12

తెలంగాణ ఉపాధ్యాయులలోవేతనాల సంఘం పట్టించుకోని కొన్ని వర్గముల వారి వేతనాలస్కేల్స్‌ను మెరుగుపరుస్తూ నిన్న శాసనమండలిలో ఆర్థిక మంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డిచేసిన ప్రకటనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయుల సంఘం హర్షం వెలిబుచ్చినది.

అయితే ఇంకా వెయ్యిమంది ఉపాధ్యాయుల వరకూ ఈ కొత్త స్కేల్స్ వలన ప్రయోజనము పొందలేకపోతున్నారని పేర్కొన్నది.

ప్రభుత్వోపాధ్యాయుల సంఘాధ్యక్షుడేగాక శాసనమండలిలోని తెలంగాణ ఉపాధ్యాయ ప్రతినిధులు శ్రీ వి.వి. రాఘవాచారి, కే.వి. నారాయణరెడ్డి గారలు కూడ ప్రభుత్వప్రకటనకు హర్షం వెలిబుచ్చారు.

---

30 కోట్లడాలర్ల విలువగల బంగారం

అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి అమెరికా కొనుగోలు

న్యూయార్క్, డిసెం 12

అంతర్జాతీయ ద్రవ్యనిధి వద్దనుంచి అమెరికా 30 కోట్ల డాలర్ల కిమ్మతుగల బంగారం నిల్వను కొనటంతో అమెరికన్ బంగారం నిల్వల గత 13 నెలలలో మొదటిసారి 26.7 కోట్ల డాలర్ల మేరకు పెరిగింది.

బుధవారంతో అంతమయినవారంలో 2.9 కోట్ల డాలర్ల విలువగల బంగారాన్ని ఇతరదేశాలు కొనటం వల్ల అమెరికా 31 కోట్ల డాలర్ల బంగారం కొనగా పెరుగుదల 26.7 కోట్లు అయింది.

ఆంధ్రప్రదేశ్‌లో పొదుపు ఉద్యమం

రు. 2 కోట్లకుపైగా సేకరణ

హైద్రాబాద్, డిసెం 12

ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ పొదుపు ఉద్యమం క్రింద నవంబర్ మాసాంతం వరకూ రు. 2 కోట్లకుపైగా సేకరించబడింది. మొత్తం ఈసంవత్సరం 9 కోట్ల రూపాయలను సేకరించాలని సంకల్పించబడింది.

హైద్రాబాద్ జిల్లాలో రు. 1 కోటి అంచనాకు రు. 41 లక్షలు యిప్పటికే సేకరించబడినవి.

కాంగోలో పనిచేస్తున్న సమితి దళాల అధికారాన్ని నిర్ధారించాలి

పార్లమెంట్ సమావేశం జరిగేటట్లు చూడాలి

భారత దళాల్ని ఉపసంహరించుకోవడం ప్రస్తుతానికి జరగదని ప్రధానిశ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెం 12

కాంగోలోని పరిస్థితి మెరుగుకాకుంటే అక్కడి భారతదళాల్ని ఉపసంహరించుకొనే విషయాన్ని పునఃపరిశీలించవలసి ఉంటుందని ప్రధాని నెహ్రూ నేడు పార్లమెంటులో ప్రకటించారు.

"ప్రస్తుతానికి కాంగో నుండి తమ దళాల్ని ఉపసంహరించుకోరాదని భారతదేశం నిర్ణయించినది. అయితే యికముందు కూడ భారతీయులపట్ల అక్కడివారి వైఖరి సక్రమముగా లేకపోతే యీ నిర్ణయాన్ని పునఃపరిశీలించవలసి ఉంటుంది" అని శ్రీ నెహ్రూ అన్నారు.

కాంగో పరిస్థితిపై శ్రీ నెహ్రూ వివరణాత్మకమైన ప్రకటనను పార్లమెంటులో గావించారు. అక్కడి అసాధారణ పరిస్థితి తీవ్ర ఆందోళనను కలిగిస్తున్నదన్నారు. కాంగోలోని సమితి దళాల పాత్రనుకూడ నెహ్రూ విమర్శించారు. ఆ దళాలు సమర్థవంతంగా పనిచేయడానికి పూర్తి అధికారాన్ని భద్రతామండలి యివ్వగలదనే ఆశాభావాన్ని నెహ్రూ వెలిబుచ్చారు.

లుముంబాతో సహా కాంగోలోని రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేసి కాంగో పార్లమెంటును సమావేశపరచాలని నెహ్రూ అన్నారు. పార్లమెంటుసమావేశాన్నిజరిపించేపర్యాటు చేయడం సమితి కర్తవ్యమన్నారు. పార్లమెంటును సమావేశపరచని కల్నల్ మొబుటు వైఖరికి కొన్ని దేశాలు ప్రోత్సాహమివ్వడం విచారకరమన్నారు. మొబుటుపై స్నేహపూర్వకమైన కొంత ఒత్తిడివస్తే పార్లమెంటు సమావేశానికి అతడంగీకరించేవాడే కాని చాల దేశాలకు-ముఖ్యముగా బెల్జియన్ అధికారులకు - పార్లమెంటును సమావేశపరచాలంటే యిష్టం ఉన్నట్లు లేదు.

సుమారు 25 వేల మంది బెల్జియన్లు కాంగోలో ప్రవేశించి అక్కడ సమితి పనిని అడ్డగిస్తున్నారనీ, వారు వెళిపోవాలనీ నెహ్రూ అన్నారు. బెల్జియన్ల విషయమై సమితి శ్రీ రాజేశ్వర దయాల్ సూచనల్ని పరిశీలించకపోవడం విచారకరమన్నారు. అది బహుశా యిష్టంలేకనే జనరల్ ఆన్‌సెల్మీ వాటిని పరిశీలించలేదన్నారు. కాంగోలో సమితి అవసరమయిన చోట్ల ఓర్పు కలిగించుకొనకుండా అనవసరమయిన చోట్ల ఓర్పు కలిగించుకొంటున్నదనినెహ్రూ అన్నారు. లియోపాల్డు విల్లిలో బెదిరింపులు వినబడినా కలుగజేసుకొని సమితి సైన్యం స్టాన్‌లీవిల్లిలోని బెదిరింపులపట్ల కలగజేసుకొన్నది. లుముంబాను బాగా కొట్టి గాయపరిచిన సమయంలో కూడ సమితిమిషన్ అతనివద్దకు డాక్టర్‌ను పంపలేదు.

కల్నల్ మొబుటు సైనిక విప్లవం వంటిది జరిపి అక్రమంగా అధికారానికి వచ్చాడని నెహ్రూఅన్నారు.

కాంగో రాజ్యాంగం ప్రకారం అధ్యక్షుడు ప్రధానిని బర్తరఫ్ చేస్తే దానికి పార్లమెంటు ఆమోదాన్ని పొందవలసి ఉంది. అదిక్కి జరగలేదు గనుక నిజానికి లుముంబా యింకా కాంగో ప్రధానియే. పీలులేక పోయినందున ఆయన ప్రధానిగా పనిచేయలేక పోతున్నాడు.

ముందు లోకసభలో చేసినట్లే ఆ తర్వాత రాజ్యసభలో నెహ్రూ కాంగో పరిస్థితిపై ఒక ప్రకటన చేస్తూ ప్రస్తుతం కాంగో పరిస్థితిని పరిశీలిస్తున్న సమితి భద్రతామండలి అక్కడ అవలంబించవలసిన విధానాన్ని స్థూలంగా నిర్ధారించాలనీ సమితిదళాల అధికారాల్ని నిర్ణయించి వాటి బాధ్యత నిర్వహించేందుకు తగినసంపత్తి సమకూర్చాలనీ కోరారు.

విద్యావిషయాలపై మాట్లాడే అర్హత

విద్యారంగంతో సంబంధం గలవారికే ఎక్కువ ఉంటుందని రాష్ట్రపతి డా॥ ప్రసాద్

పూనా, డిసెంబరు 12

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాదు నేడిక్కడ ఫెర్గూసన్ కళాశాల 75వ వార్షికోత్సవాలకు అధ్యక్షతవహిస్తూ విద్యారంగంలో ఉన్నవారు, నిజజీవితంలో వాటి సమస్యల్ని ఎదుర్కొన్నవారు విద్యావిషయమై అభిప్రాయాలకువచ్చి తమ తీర్పునిచ్చే అధికారాన్ని కలిగిఉంటారన్నారు.

విద్యావ్యాప్తి, విద్యా సౌకర్యాల అభివృద్ధివలన విద్యార్థులు అధిక సంఖ్యలో ప్రవేశాన్ని కోరడంతో సమస్యలు ఉత్పన్నమయినవని ఆయన అన్నారు. దానితో విద్యాసాయి పడిపోయిందికూడ. ఈ సమస్యల్ని పరిష్కరించి విద్యాస్థాయిని పెంపొందించాలని రాష్ట్రపతి అన్నారు.

రాష్ట్రపతి యీసందర్భములో 104 సంవత్సరాల విద్యావేత్త మహర్షి డి. కె. కార్వేను అభినందించారు.

విశ్వవిద్యాలయగ్రాంట్సుకమీషన్ అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్, బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ ప్రభృతులు యీ కళాశాల ప్రాధాన్యాన్ని వివరించారు.

...—

బెరుబారిని పాకిస్తాన్‌కు తరలించే సమస్య

తాము నెహ్రూకోరికను మన్నించగలమని డా॥ రాయ్

కలకత్తా, డిసెం 12

బెరుబారిలో కొంతభాగాన్ని పాకిస్తాన్‌కు బదిలీ చేసేందుకు నెహ్రూ నూన్ చేసుకొన్న ఒప్పందాన్ని అమలుజరపాలనే ప్రధాని నెహ్రూకు శాసనసభలోని కాంగ్రెస్ పార్టీ బలపరుస్తుందని నేడు శాసనసభలో బెరుబారిపై చర్చను ప్రారంభిస్తూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ అన్నారు.

నెహ్రూకోరిక రాజ్యాంగ విరుద్ధమైనా, అక్రమమైనా, కోర్టులో సవాలు చేయదగినదే అయినా తమ నిర్ణయమదేనన్నారు.

యు.పి. మంత్రిణిగా సుచేతా కృపలానీ

పదవీ ప్రమాణ స్వీకారం

లక్నో, డిసెం 12

ఉత్తరప్రదేశ్ మంత్రిణిగా శ్రీమతి సుచేతా కృపలానీ నేడు ప్రమాణ స్వీకారం చేశారు. ఆమెతో మంత్రివర్గ సభ్యుల సంఖ్య ఐదుకు పెరిగింది. క్యాబినెట్ మంత్రులు, ఉప మంత్రులతో సహా మొత్తం 14 గురు ఉన్నారు.

గవర్నర్ డా॥ బూర్గుల రామకృష్ణారావు నేడు శ్రీమతి సుచేతా కృపలానీచే పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు.

ఆమెకు ముఖ్యమంత్రి శ్రీ సి.బి. గుప్త తన వద్దగల సమాజాభివృద్ధి, కార్మిక, మధ్యరకం కుటీర పరిశ్రమల శాఖల్ని యిచ్చారు. ఆమెకు పంచాయతీరాజ్ శాఖ కూడా ఇవ్వబడుతుందని శ్రీ గుప్త అన్నారు. వీరిద్దరూ శాసనసభ్యులు కారు. ఆరుమాసాలలో ఏదో సభకు ఎన్నుకోబడవలసి ఉంది.

నెలరోజులలో ఇంకా కొందరు మంత్రుల్ని నియమిస్తానని శ్రీ గుప్త అన్నారు.

కాంగ్రెసులో సమైక్యతా సాధనకు కృషి

ఉత్తరప్రదేశ్ సమాజాభివృద్ధిశాఖా మంత్రిణి శ్రీమతి సుచేతా కృపలానీ విలేఖరులతో ముచ్చటిస్తూ కాంగ్రెసువాదులలో సుహృద్భావం సాధించడానికి తాను కృషిచేస్తానని అన్నారు. వారినికలిసి వారిలో అవగాహన కల్గిస్తానన్నారు. కాంగ్రెసుసంస్థ, దేశం గురించే తాను ఆలోచిస్తాననీ, దేశం పురోగమించాలంటే ప్రజాస్వామ్యం సుస్థిరం కావాలనీ ఆమె అన్నారు.

అల్జీర్స్ అల్లర్లలో మరో 10 మంది మృతి

ప్యారిస్, డిసెం 12

అల్జీర్స్‌లో నేడు ఐరోపావారికీ, ముస్లింలకూ మధ్య మళ్ళీ తలెత్తిన సంఘర్షణలలో 10 మంది చనిపోయారని ఫ్రెంచి పత్రికలు ప్రకటించినవి.

మొత్తం మృతులు 84గురు

అల్జీర్స్, డిసెం 12: అల్జీర్స్,ఓరన్‌లలో గత రెండురోజుల కలతలలో మొత్తం 84 గురు చనిపోయారనీ, అందులో ఆరుగురు ఐరోపావారనీ అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఐదేండ్ల వరకు పారిశ్రామిక శాంతి

సమ్మెలు లాకౌట్లుకూడవని శ్రీ వి.వి. గిరి సలహా

త్రివేంద్రమ్, డిసెం 12

ఎట్టి పరిస్థితుల్లోను సమ్మెలు లాకౌట్లు లేకుండా రానున్న ఐదు సంవత్సరాలపై పరిశ్రమల యజమానులు కార్మికులు పెద్ద మనుష్యుల ఒప్పందాన్ని చేసుకోవాలని కేరళ గవర్నర్ శ్రీ వి.వి.గిరిఇక్కడ పేర్కొన్నారు.

కేరళ పారిశ్రామిక సంబంధాల బోర్డు సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ గిరి పైసలహా ఇచ్చారు. కేరళలో పారిశ్రామిక శాంతి స్థాపించబడినదే క్రొత్త పరిశ్రమల స్థాపనకు దేశ అభివృద్ధిని త్వరితగతిన సాధించడానికి వీలు ఏర్పడుతుందని అన్నారు వీరు.

పరీక్షావిధాన పరిశోధనసంస్థ

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పరచనున్నదని వెల్లడి

హైద్రాబాద్, డిసెం 12

ప్రస్తుత పరీక్షావిధానాన్ని సంస్కరించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పరీక్షావిధాన పరిశోధన యూనిట్‌ను ఏర్పరచ దలుస్తున్నది.

పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామ్‌లాల్ ఇక్కడ ప్రభుత్వ శిక్షణా కళాశాల భవనానికి ప్రారంభోత్సవం కేరూ ఈవిషయాన్ని వెల్లడిచేశారు. విద్యాప్రమాణం తగ్గిపోతుండటానికి పరిశోధన పద్ధతులలో మార్పులు చేపడానికి ఇట్టి పరిశోధనా సంస్థ అవసరమన్నారు వీరు.

ప్రాంతీయ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ శారదాదేవి అతిథులకు స్వాగతం చెప్పింది.

.....

ఇరాన్‌లో అణుశక్తి కేంద్రం

ప్రపంచ అణుశక్తి సంస్థ, అమెరికాల సహాయంతో

వియన్నా, డిసెం 12

టెహరాన్ యూనివర్సిటీలో రాన్ లో నిర్మిస్తున్న అణుశక్తి ఉత్పాదన కేంద్రం, దానికి సంబంధించిన పరిశోధనలు జరిపే లేబరేటరీల విషయములో తోడ్పడటానికి ప్రపంచ పరమాణుశక్తి సంస్థ ఒక అణుశక్తి నిపుణుల్ని పంపినట్లు ఆ అంతర్జాతీయ సంస్థ వెల్లడించింది.

ఇట్లా ప్రపంచ అణుశక్తి సంస్థ ఈ పనికి నిపుణునిపంపటం ఇదే మొదలు. విలియం సి. చర్చి ఈ పనికి నియుక్తులైనారు. ఇదివరకు అణుశక్తికి సంబంధించిన ఇతర విషయాలలో సభ్య దేశాలకు సలహా లివ్వటానికి నిపుణులను పంపి ఉన్నది.

నూతన ప్రభుత్వ విదేశాంగ విధానం

కేవలం కమ్యూనిస్టు వ్యతిరేకంగా ఉండదని కెన్నెడీ: నేటి విప్లవాత్మకమైన మార్పులకు భయపడరాదని రస్క్ వివరణ

పాల్మ్‌బీచ్, డిసెం 12

అమెరికా కొత్త విదేశాంగ మంత్రిగా నియమించబడిన రస్క్ విలేఖర్లతో ముచ్చటిస్తూ తాను గురుతరమైన బాధ్యతను స్వీకరిస్తున్నానన్నాడు.

ప్రస్తుత కాలం త్వరితగతిని విప్లవాత్మకంగా మారిపోతుందని అంటూ మార్పులవలన భయపడవలసిందిలేదని రస్క్ అన్నారు. కెరటాలపై తేలే బెండువలె అమెరికా భావించదని ఆయనన్నాడు.

కొత్తఅధ్యక్షుడు కెన్నెడీ అమెరికన్లలో చాలాగొప్పవ్యక్తి అని ఆయనన్నాడు. చెస్టర్ బౌల్సునుకూడా ఆయన ప్రశంసించాడు.

తాను రస్క్‌ను మొదటిసారిగా గతవారమే కలుసుకొన్నట్లు కెన్నెడీ అన్నాడు. తాను రస్క్ స్టీవెన్సన్, బౌల్సులతో ఫోనులో మాట్లాడామని కెన్నెడీ చెప్పాడు.

కొత్తప్రభుత్వ విదేశాంగ విధానం స్వాతంత్ర్య ప్రవృత్తిని బలపరిచేదిగా ఉంటుందిగాని కేవలం కమ్యూనిస్టు వ్యతిరేకంగాకాదని కెన్నెడీఅన్నాడు

...—

జనాభా లెక్కల సేకరణకు రు. 8 కోట్ల ఖర్చు

భోపాల్, డిసెం 12

భారత జనాభాలెక్కల కమీషనర్ శ్రీ ఎ. మిత్రా దేశంలో ప్రస్తుత జనాభాలెక్కల సేకరణకు ప్రభుత్వానికి రు. 7 కోట్ల 50 లక్షల ఖర్చవుతుందన్నారు.

సుమారు 10 లక్షల మంది యీ పనిలో నిమగ్నమైనారు.

తాత్కాలికంగా దేశజనాభా ఒక నెల రోజులలో తెలుస్తుంది. అంతిమలెక్కలు 1961 మార్చిలో పూర్తవుతాయి. ఆ వివరాలు 1962 సంవత్సరాంతానికే విడుదల చేయబడుతాయి.

వచ్చేమేలో టాగూర్ శతాబ్ద్యుత్సవాలు

రాష్ట్రకమిటీ రూపొందించిన కార్యక్రమం

హైద్రాబాద్, డిసెం 12

వచ్చేమేలో జరగనున్న టాగూర్ శతాబ్ద్యుత్సవాలసందర్భంలో ఏర్పడిన రాష్ట్రకమిటీ రూపొందించిన కార్యక్రమంప్రకారంతెలుగుటాగూర్ స్మారకసంచిక వెలువడుతుంది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీయీపనిని ప్రారంభించినది.

"భారత దేశంలోనూ విదేశాలలోనూ టాగూర్" అనే పరిదర్శనాన్ని హైద్రాబాద్‌లోనూ, రాష్ట్రములో వీలైనన్ని ఎక్కువ ప్రదేశాలలోనూ ఏర్పాటు చేయడము, పాఠశాల విద్యార్థులు టాగూర్ జీవితంపై వ్రాసిన ఉత్తమగ్రంథాలకు తెలుగులో ఒకటి ఉర్దూలో మరొకటి-రెండు బహుమతులివ్వడం, నగరంలోనూ బిల్లలలోనూ టాగూర్ వారోత్సవాల్ని నిర్వహించడం. ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూ సంస్కృత భాషలలో నాణ్యమైన టాగూర్ నాటకాల్ని తయారుచెయ్యడంలాటి యితర కార్యక్రమాలుకూడానిర్వహించబడుతాయి.

ఈ నాటకాల్ని రూపొందించేపని రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలకూ అప్పగించబడుతుంది.

హైదరాబాదులో రవీంద్రభారతిని అలంకరించే చిత్రలేఖన పోటీలు, చిత్రలేఖనం, సంగీత, నాటక కళలపై శాంతినికేతనంలో శిక్షణ పొందగోరే విద్యార్థులకు ఏటా మూడు స్కాలర్‌షిప్పులివ్వడంకూడ కార్యక్రమంలో ఉన్నవి.

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ సహకారంతో టాగూర్ నాటకాలు నాటి పూజ, చిత్రాంగదలను బెంగాలీలో తయారుచేయడం టాగూర్ పాటలు, వాటిని తెలుగులోకి తర్జుమా చేయడం (రేడియో సహకారంతో) టాగూర్ బెంగాలీ రచనలనుండి తెలుగులోకి తర్జుమాచేసినసంగీతరూపకంప్రదర్శించడంకూడ కార్యక్రమంలో భాగం.

కలకత్తాలోని నృత్య, నాటక, సంగీత టాగూర్ అకాడమీ నుండి కళాకారులు వచ్చి ఆరుమాసాల పాటు నృత్య, నాటక, సంగీతాలలో స్థానికకళాకారులకు శిక్షణ యిస్తారు.

కాంగోలో భారతీయుల పట్ల మొబుటు వర్గం చర్యల నిరసన

భద్రతాసంఘంలో శ్రీ మీనన్ ప్రసంగం

న్యూయార్క్, డిసెం 12

కాంగోలో కర్నల్ మొబుటు పరిపాలనలో భారతీయోద్యోగులపైన వి. టి. ఐ. విలేఖరిపైన జరిగినఅత్యాచారాలను నిన్న భారత ప్రతినిధి శ్రీ వి.కె. కృష్ణమీనన్ భద్రతాసంఘంలో ప్రసంగిస్తూ తీవ్రంగా నిరసించారు.

భద్రతా సంఘ సభ్యదేశం కాకపోయినా ఇండియా ఒక బాధ్యత గల దేశం, దాని ప్రతినిధిగా కాంగో సమస్యలో పాల్గొంటున్న దేశం ప్రతినిధిగా తానుమాట్లాడుతున్నానంటూ శ్రీ మీనన్ కాంగోలో భారతీయోద్యోగులపట్ల చూపవలసిన ప్రవర్తన చూపబడలేదన్నారు. కేవలం దారిదోపిడీతత్వం, అవమానాలు తప్ప కాంగోలో ఇంకేమీ కనిపించడం లేదని శ్రీ మీనన్ తమ నిరసన తెలిపారు. ఇంతమాత్రాన ఇండియా వెనుకంజ వేయదు, కించపడదు. మూర్ఖులతో నైనా మెత్తగానే ప్రవర్తించగలిచిన దేశం భారతదేశం. అయినప్పటికీ భారతీయులపట్ల అటువంటి ప్రవర్తన కూడనిదని మాత్రం తెలియజెపుతున్నాను అని శ్రీ మీనన్ అన్నారు.

కాంగో విషయమై మానవతా దృక్పథం చూపాలన్న తీర్మానంపయి మాట్లాడుతూ శ్రీమీనన్ పైఅంశాలు తెలిపారు.

గోకర్ణపురంలో అగ్నిప్రమాదం

సత్వర సహాయానికై శ్రీ గౌతు లచ్చన్న విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 12

శ్రీకాకుళం జిల్లా గోకర్ణపురములో డిసెంబర్ 2వ సంభవించిన అగ్నిప్రమాదంలో రు. 10,000 రొక్కం, రు. 30,000 విలువైన ఆహార ధాన్యాలు, యితర ఆస్తి కాలిపోయినవి.

శ్రీ గౌతు లచ్చన్న, (ఎం. ఎల్. ఏ.) ఆ గ్రామం చూసి తిరిగి వచ్చారు. అక్కడ రిలీఫ్ కమిటీ నెలకొల్పబడిందనీ, ప్రభుత్వోద్యోగులు నియమాల ప్రకారం సహాయం చేస్తున్నారనీ ఆయనన్నారు. ప్రధాని రిలీఫ్ నిధి, తదితర సంస్థల నుండి ఆ గ్రామానికి అధిక సహాయం పంపబడాలని శ్రీ లచ్చన్న విజ్ఞప్తి చేశారు.

అచ్చంపేటహైస్కూలుకు ప్రథమ స్థానం

జిల్లా సంగీతనాటక పోటీల్లో

మహబూబ్‌నగర్, డిసెం 12

ప్రాంతీయ సంగీత, నాటకపోటీలు నాగర్ కర్నూల్‌లో జరిగినవి. ఇందులో 5 హైస్కూళ్లు పాల్గొన్నవి. వీటికు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ ముస్తఫాఖాన్ అధ్యక్షత వహించారు.

పోటీలలో అచ్చంపేట జిల్లాపరిషత్ హైస్కూలుకు ప్రథమ స్థానం లభించింది. ఇంతవరకు జరిగిన వాటిలో ఇది యొకటి. అంతిమ పోటీలు యీ నెల మూడవ వారములో జరుగుతవి. శ్రీ రోవి రామారావు జిల్లా సమాచారశాఖ ఆఫీసరు గెలిచిన వారిని అభినందించారు.

నేటికి సలభై ఏండ్ల వెనుక హైదరాబాద్ రాష్ట్రములో ఏ కండ్ల పరీక్షకుడు?
ఏ కండ్ల అద్దము చేయువాడు?
ఏ కర్మాగారము ఉండెను?
మరియు కండ్ల అద్దముల పరిశ్రమకును, నేత్ర పరీక్షకును హైద్రాబాద్‌లో పునాది ఎవరు వేశారో మీకు బాగా తెలియును. నేడు కూడా కీ॥ శే॥ డాక్టర్ హెచ్. ఎం. సుల్తాన్ డి-ఒ (కలకత్తా) కంటి వైద్యుని కుమారుడు.
డాక్టర్
ఎస్. ఎం. లుఖ్మాన్
కండ్ల పరీక్షకులు, (ప్రత్యేక) సుమారు 22 సంవత్సరాల నుండి హైద్రాబాద్ నగరంలోను, జిల్లాలలోను ప్రజా కంటిసేవ చేయుచున్న విషయము అధికారులు, ప్రజలు ఒప్పుకున్నారు. మీరు కూడా డాక్టర్ గారితో క్రింది అడ్రస్‌పై సలహా తీసికోండి.
అడ్రస్: మేనేజర్, బోరూం, మరియు కార్ఖానా.
జనతా ఆప్టిష్యన్స్
కండ్ల పరీక్షకులు, న్యూపసంత్ నివాస్ లాడ్జి ఎదుట, నిజాంపాహిరోడ్, హైద్రాబాద్.
ఫోన్: 5141

శార్వరి సం॥ మార్గశిర బ॥ దశమి
తె 4-24 హస్త లా 6-45
రా వ 2-44 మే: 4-20 వరకు
(శాలివాహన శకము: 22-9-1882)
1960 డిసెంబరు 13 మంగళవారము

"నీవలన నేనుబ్రదికితి నీవును నాకతన మాలనికి నగపడవైతీవిధమునఁ గల్గు సుహృద్భావమ చాలు నినుఁ జేరఁ దగదిట మీదన్."

—భారతము. (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్. నెం 35280
1960 డిసెంబర్ 13
మంగళ వారము

మూడవ ప్రణాళికలో పరిశ్రమలు

శాసనమండలిలో మూడవ ప్రణాళిక ముసాయిదా మీద చర్చ జరిగిన సందర్భమున ప్లానింగ్ మంత్రి శ్రీ రంగారెడ్డి గారు గావించిన ప్రసంగము గమనించ దగియున్నది. తృతీయ ప్రణాళికలో జరిగిన కేటాయింపులను గమనించినప్పుడు ఆంధ్ర ప్రభుత్వముగాని, ప్లానింగ్ కమిషన్‌గాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయము యేమియును చేయలేదని శ్రీ రంగారెడ్డిగారు ఉద్ఘాటించినారు. మూడవ ప్రణాళిక కేటాయింపు వివరాలను పరిశీలించినప్పుడు, వివిధరాష్ట్రాలకు కేటాయించిన మొత్తాలను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన మొత్తముతో పోల్చినప్పుడు, శ్రీ రంగారెడ్డిగారి అభిప్రాయము సరియైనదనియే చెప్పక తప్పదు. కాని మొదటి రెండు ప్రణాళికలలో పారిశ్రామిక రంగమున ఆంధ్రప్రదేశ్‌కు చాల అన్యాయము జరిగినదను సత్యమునుగూడ యీ సందర్భమున గుర్తించ వలసియుండును. ఉత్తరప్రదేశ్, బీహార్, మద్రాస్, మైసూరు మొదలైన రాష్ట్రాలలో జరిగిన పారిశ్రామికాభివృద్ధిని గమనించినప్పుడు. ఆంధ్రప్రదేశ్‌ను యీ విషయమై పూర్తిగా విస్మరించుట జరిగినదను సత్యము స్పష్టముగా కనుపించుచున్నది. స్వయముగా ప్లానింగ్ మంత్రిగారు గూడ తమ ప్రసంగములో మొదటి రెండు ప్రణాళికలనుగూర్చి ప్రస్తావించి, యీ కాలమున మన రాష్ట్రానికి అన్యాయము జరిగినదని అంగీకరించియున్నారు.

మూడవ ప్రణాళిక కేటాయింపులో మన రాష్ట్రానికి అన్యాయము జరుగక పోయినప్పటికిని, యీ మొత్తములో మన రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి లభ్యమగుచున్న ద్రవ్యము మాత్రము మిక్కిలి స్వల్పముగా నున్నదనియే చెప్పవలసి యుండును. గడచినవారము మూడవ ప్రణాళిక ముసాయిదాను గూర్చి వ్యాఖ్యానించుచు, యీ సత్యమునే మేము సంపాదకీయముగా వివరించియున్నాము. స్వశక్తిమీద ఆధారపడి, పారిశ్రామికాభివృద్ధిని సాధించగల స్తోమత మనరాష్ట్రానికి లేదు. అందుచేత కేంద్రముమీద మనము యీవిషయములో ఆధారపడవలసియుండును. మొదటి రెండు పంచవర్ష ప్రణాళికల కాలమున మన రాష్ట్రములో స్థాపించిన భారీ పరిశ్రమ లేమియును లేవని చెప్పినప్పటికిని సత్యమునకు తలవంపులు కలుగజాలవు. కావుననే శాసనసభలోను, శాసనమండలిలోను పలువురు సభ్యులు పారిశ్రామిక రంగములో కేంద్రము మన రాష్ట్రమును చిన్నచూపు జూచినదని తమ ప్రసంగాలలో విమర్శించియున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వము నూతన పరిశ్రమల స్థాపనసుగూర్చి అనేక ప్రతిపాదనలను ఆలోచించుచున్నది. ఎరువుల ఫ్యాక్టరీలు ఉక్కుయంత్రాగారములు, న్యూస్‌ప్రింటు ఫ్యాక్టరీ, విద్యుత్ పరికరాలయంత్రాగారము మొదలైనవి యీ పతిపాదనలలో ప్రత్యేకముగా పేర్కొనదగినవి. ఈ ప్రతిపాదనలన్నియును ఆచరణ రూపము దాల్చవలసియుండును. మన ప్రజలలో వ్యాపించియున్న నిరుద్యోగము తొలగిపోయి, రాష్ట్రము సౌభాగ్యవంతము కావలెననినచో, పారిశ్రామికాభివృద్ధి అత్యవసరము. పారిశ్రామికాభివృద్ధికి కేంద్ర సహాయము ప్రాణాధారము. మొదటి రెండు ప్రణాళికలలో జరిగిన అన్యాయమును మూడవ ప్రణాళికలో నివారించ వలసియుండును. రాష్ట్ర ప్రభుత్వము యీ సందర్భమున కేంద్ర ప్రభుత్వముతో సంప్రదించి తగు సహాయమును పొంది అభివృద్ధి యేర్పాటులను గావించ వలసియుండును.

మనరాష్ట్రానికి ఒక పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్‌ను నెలకొల్పుటకు ప్రభుత్వము నిశ్చయించినది. ప్రస్తుతానికి ఒక కోటి రూపాయలతో ప్రారంభించదలచిన యీ కార్పొరేషన్‌ను తరువాత మూడుకోట్ల రూపాయల వరకు పెంచుట జరుగగలదని ప్రభుత్వ పక్షాన ప్రకటించుటజరిగినది. ఈకార్పొరేషన్ స్థాపన సత్వరముగా జరిగి పారిశ్రామికాభివృద్ధికి దోహదము కలిగించగలదని విశ్వసించుచున్నాము. పబ్లిక్‌రంగములోను ప్రైవేటు రంగములోను, నూతన పరిశ్రమల స్థాపన జరిగి రాష్ట్రాభివృద్ధి రంగములో నవయుగోదయము కాగలదని ఆశించుచున్నాము.

కొండుర్గులో ప్రపంచ ఉపాధ్యాయదినం

షాద్‌నగర్, డిసెం 12

తేది 27-11-60 నాడు కొండుర్గు సమితి ఉపాధ్యాయ సంఘం ప్రపంచ ఉపాధ్యాయ దినము మరియు సర్వ సభ్య సమావేశమును జరిపినది.

మధ్యాహ్నం 12 గంటలకు ఉపాధ్యాయులందరు అనేక పోస్టర్లతో ఊరేగింపు తీసిరి. 1-30 గంటలకు శ్రీ బి. గోపాల్ రావు పంచాయత్ సమితి ఉపాధ్యక్షుల అధ్యక్షతన సమావేశము జరుపబడెను. సమావేశములో శ్రీ రాంచందర్ రావు ఉపాధ్యాయుడు మొగిలిగిద్ద గారు కేంద్ర సంఘమువారు పంపిన ప్రపంచ ఉపాధ్యాయ హక్కులు, బాధ్యతలుగల చార్టరును గూర్చి చదివిరి. తదుపరి శ్రీ నర్సింహాచార్యులు ప్రధానోపాధ్యాయుడు కిషన్‌నగర్ గారు ఉపాధ్యాయుల ప్రాముఖ్యము తెలుపుతూ పల్లెటూరి పాఠశాలల బాలుర సంఖ్యను పెంచవలెను. విద్యాబోధన పూర్వపు పద్ధతులలో జరిపిన బాగుండుననియు యోగ్యతలో పరిపూర్ణుడైన వ్యక్తినే ఉపాధ్యాయునిగా ఎన్నుకొనవలెనని తెలిపిరి.

శ్రీ సి. గోపాల్ రావుతోసహా ఉపాధ్యాయులు కొందుర్గుగారు ఉపాధ్యాయ పదమును నిర్వచిస్తూ, ఉపాధ్యాయుడు హక్కులకన్న బాధ్యతలను చేపట్టిన కోరికలు నెరవేర్చుకొనగలడని, మారుతున్న సమాజమును జూచి తాను కూడ మారవలెనని చెప్పుట, చేయుట ఏకము కావలెనని, సామాజిక, ఆర్థిక, రాజకీయ కుళ్ళును తీసివేసి దేశము యొక్క సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడవలెననియు, నిద్రాణమైన లోకమునకు వైతాళికుడై తన ప్రతిపత్తిని నిలుపుకోవలెనని ఉపన్యసించిరి.

శ్రీ సూర్యనారాయణ ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథపురంగారు ఉపాధ్యాయుడు జాతికి ఆదరముగా మెలగవలెననిరి.

శ్రీ కృష్ణయ్య ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులుగారు ఉపాధ్యాయుడు ఆదర్శవంతుడు కావలెననియు, వయోజన విద్యచే నిరక్షరాస్యతను నిర్మూలింపవలెననియు, అజ్ఞానతిమిరమునకు ఉపాధ్యాయుడు వెలుగు జ్యోతియై మెలగవలెననియు, ఉపాధ్యాయుని ఆదర్శమును లోకము ఆదరించవలెననియు సంఘ దురాచారములను తీసివేయవలయునని ఉపన్యసించిరి.

చివరకు అధ్యక్షులైన శ్రీ బి. గోపాల్ రావుగారు విద్యావంతుల లోనే అవినీతి చాలా యున్నదనియు, ఈనాడు విద్యావంతులు చేయు దురాగతములకు ఉదాహ్యాయుడే బాధ్యుడనియు, కాలమార్పులను గమనించి బోధన జరుపవలెననియు, దేశము నాదర్శవంతముగాచే యవలెననియు ఉపన్యసించిరి.

దేశానికి ఇంజనీర్లు నిపుణుల ఆవశ్యకత

ప్రతిజిల్లాకు ఒక పాలిటెక్నిక్ ఏర్పరచబడగలదని రాష్ట్ర విద్యామంత్రి వివరణ

గుంటూరు, డిసెం 12

కేంద్రమంత్రి డాక్టర్ బి. గోపాల రెడ్డి ఇక్కడ మడ్డిబాలత్రిపురసుందరమ్మ పాలిటెక్నిక్‌కు ప్రారంభోత్సవం చేస్తూ మనదేశానికి ఇంజనీర్లు మరియు నిపుణుల ఆవశ్యకత చాలా కలదన్నారు.

"మనకు ఎక్కువ మంది భగీరథులు కావాలి. భూమి, సముద్రం, గాలినుండి దాగిఉన్న సంపదల వెలికి తీసి మానవాళి సంక్షేమానికి ఉపయోగించాలి" అని శ్రీ గోపాలరెడ్డి కోరారు.

ఆంధ్రయానాలో 12 వందల చిన్న తరహా పరిశ్రమలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌ను లుధియానాతో పోల్చి చూస్తే చాలా వెనుకబడి ఉన్నది.

రాష్ట్ర విద్యామంత్రి ఎస్. బి. పి. పట్టాభి రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఒక పాలిటెక్నిక్ చొప్పున స్థాపించ ప్రయత్నిస్తున్నదని వచ్చే సంవత్సరం ఈ లక్ష్యం సాధించబడగలదన్నారు. మూడవ ప్రణాళికలో ప్రభుత్వం బాలికలకైనాల్గు పాలిటెక్నిక్‌ల తెరువదలుస్తున్నదని వీనిలో ఒకటి గుంటూరులో ఏర్పరచ బడగలదని తెలిపారు. ఆంధ్రలో కనీసం రెండు ఇంజనీరింగ్ కళాశాలలలోనైనా, పోస్టు గ్రాజ్యుయేట్ కోర్సులు తెరువ బడగలవని ఉద్యోగాల కొరకై విద్యార్థులు కళాశాలల్లో చేరరాదని సలహా ఇచ్చారు.

'భాగవత సారం: గోదాదేవి'

శ్రీ గోదా గ్రంథమాలవారి కావ్యావిష్కరణోత్సవము

విజయవాడ, డిసెం 12

శ్రీమతి తెన్నేటి హేమలతగారి యింటిలో శ్రీ గోదా గ్రంథమాలవారి "గోదాదేవి" అనువచన కావ్యము "భాగవత సారము" అను పద్యకావ్యము ఆవిష్కరింపబడినవి. సభకు "సహజ కవి" "కవి పాదుషా" శ్రీ కొప్పు రావూరి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. అధ్యక్షులు తమతొలి పలుకులో గ్రంథమాలఉద్దేశ్యములను నిర్వాహకులుపడు కష్టములను వివరించారు. గ్రంథమాల సంస్థాపకులు శ్రీ కె. టి. యల్. నరసింహాచార్యులు గ్రంథమాల యింతవరకు చేసిన సారస్వత సేవను దానిలక్ష్యములను వివరించారు.

కవితా గోష్ఠిలో కొందరు కవులు పాల్గొన్నారు. "హరికథకరత్న" "విద్వాన్" శ్రీ గర్రె సత్యనారాయణ గుప్త కవితా శిల్ప మెట్లుండవలెనో తెలిపి తమ రసవత్తర కావ్య ఖండములను వినిపించారు. శ్రీ మతి "లత" తమ "గీతాంజలి"లోని ఘట్టాలను వినిపింపజేశారు. శ్రీ నల్లచక్రవర్తుల కృష్ణమాచార్యులు తమ "బిడాల మోక్షము" వినిపించి వినువారలను నవ్వించారు. అధ్యక్షులు తమ సహజ కవితచే శ్రోతలను ముగ్ధులను గావించారు.

అధ్యక్షులు శ్రీ "విరించి" రచించిన "గోదాదేవి"ని శ్రీ మాడభూషి గోపాలాచార్యులు రచించిన "భాగవత సారము"ను ఆవిష్కరించినారు. శ్రీ మాడభూషి గోపాలాచార్యులు అనివార్యకారణములచే తిరుపతినుండి రాలేక పోయినారు. శ్రీ నరసింహాచార్యులు ఈ గ్రంథములనుండి కొన్ని ఘట్టములు వినిపించారు. గ్రంథమాలవారు శ్రీ "విరించి"ని నూతన వస్త్రములతో సన్మానించారు. అధ్యక్షులు తమ యుపన్యాసమున కావ్యముల ప్రాశస్త్యము నుగ్గడించారు.

శ్రీ నరసింహాచార్యులు అధ్యక్షులకు, కవులకు, గ్రంథమాలకు విరాళమిచ్చినదాతలకు, శ్రోతలకు తేనీటి విందుతో సహా సర్వసౌకర్యములు సమకూర్చిన శ్రీమతి "లత"కు ధన్యవాదములర్పించుటతో సభ ముగిసినది.

మన్య ప్రాంత గిరిజనాభ్యుదయం

భద్రాచలం తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి విజ్ఞప్తి

ఖమ్మం, డిసెం 12

భద్రాచలం మన్యప్రాంతంలో గిరిజనాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళిక అమలు జరుపుతున్నది. గిరిజనుల ముఖ్యవృత్తి వ్యవసాయం. భూమి మీద ఎక్కువ మందికి హక్కులేదు. ప్రభుత్వం పట్టాలుయిచ్చుట చాల అవసరం గిరిజనులు ప్రతిసంవత్సరం వ్యవసాయం మార్చుతూ. అచ్చటచ్చటా చేయుటకు వారికి భూమిమీద హక్కులేకపోవటమే ప్రధమ కారణం అని భద్రాచలం తాలూకా కాంగ్రెసు కార్యదర్శి ఒక విజ్ఞప్తి ప్రకటనలో తెలుపుతున్నారు.

"ప్రస్తుతం భద్రాచలం తాలూకా తునికిచెర్వు గ్రామమందు 33 గిరిజన కుటుంబములకు వసతి, వ్యవసాయ సౌకర్యములకు కాలనీ నిర్మించుచున్నది. వారికి తగు సలహాలిచ్చుటకు, కాలనీ గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక సిబ్బందిని ఒక డిప్యూటి తహశీలుదారుతో నియమించి పనులు చురుకుగా సాగించుతున్నది. ఆప్రాంత అటవీ భూమినినరికించి పల్లపు, మెర్క వ్యవసాయములకు వీలుగా వుండునట్లు తయారుచేయుచున్నారు. వరిసాగుకుగాను ఒకచెర్వును నిర్మించుట జరుగుచున్నది. గిరిజనులకు ఇండ్ల వసతి కూడా చేకూర్చుచున్నారు. యిదేవిధంగా నూగూరు తాలూకా ముదుమూరు గ్రామంలో కూడా గిరిజనుల అభివృద్ధికి కాలనీపని చురుకుగా జరుగుచున్నది. ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేకంగా డబ్బు కేటాయించి అచ్చటవున్న ప్రకృతి సంపద అనాదీయులైన కోయ ప్రజల ఆర్థిక, సాంఘిక విద్యా విషయకముల శ్రద్ధ తీసుకుని ఖర్చు చేస్తున్నందుకు మన్యప్రాంత ప్రజలు సంతోషించుచున్నారు." అని ఆయన తెలిపారు.

గిరిజన కాలనీలు

ప్రభుత్వమువారు ఏర్పాటు చేయుచున్న గిరిజన కాలనీలు తాలూకాకు ఒకటిగాక భద్రాచలం, నూగూరు తాలూకాలలోని ఫిర్కాకు ఒక్కొక్కటిగా ప్రభుత్వం గిరిజన కాలనీలు స్థాపించుట గిరిజనాభివృద్ధికి చాలా అవసరం. ప్రతికాలనీలో ఒకప్రాథమిక చికిత్సా కేంద్రం, ఒక మెడికల్ మొబైల్ యూనిట్, గిరిజన ప్రజలకు నిత్యకృత్యావసరములకు కావలసిన సామగ్రులు సప్లయి చేయుటకు ఒక స్టోరుకూడా వుండునట్లు ప్రభుత్వం మంజూరుచేయుట చాల అవసరం. భద్రాచలం తాలూకాకు నూగూరు తాలూకాకు ప్రత్యేక సైబల్ వెల్ఫేర్ ఆఫీసర్లనునియమించుటకు కూడా ప్రభుత్వం శ్రద్ధ తీసుకొనవలసిందిగా ఆయన విజ్ఞప్తిచేయుచున్నారు.

1961లో ప్రపంచ శాంతి అవకాశాలు

ఎక్కువగా కలవని శ్రీ హ్యూగెట్ స్కెల్ ప్రకటన

బిర్మింగ్లే, (ఉత్తర ఇంగ్లాండు) డిసెం 12

1961వ సంవత్సరంలో శాంతిని పెంపొందించేందుకు తగిన అవకాశాలు కనబడుతున్నవనీ, సైనాకు ఐక్యరాజ్య సమితిలో స్థానము కల్పిస్తే నిరాయుధీకరణ సమస్య పరిష్కారము కాగలదనీ శ్రీ హ్యూగ్ గైట్ స్కెల్ అన్నారు.

కొర్దిపాలాలుగా విదేశ వ్యవహారాలపై మాట్లాడని బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుడు ఇక్కడ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచంలో కొన్ని దేశాలు అంతఃకలహాలలో మునిగి వున్నవనీ, అందులో ముఖ్యమైనవి అల్జీరియా, లావోస్, బెర్లిన్, కాంగోలనీ వీటి వలన ప్రపంచ సమస్యల ఒత్తిడి కొద్దీయింకా వుద్ధృతం కాగలదని అన్నారు.

ఏవి ఎట్లావున్నా రెండు ముఖ్య కారణాలవల్ల తాను 1961లో నూతన పరిణామాలు సంభవం కాగలవని అంటున్నాననీ అందులో ముఖ్యంగా అమెరికా నూతన అధ్యక్షుని ఎన్నికయనీ వీరన్నారు. నూతనాధ్యక్షుడు శ్రీ కెన్నెడీని గురించి మనమంతా విన్న దేమంటే అధ్యక్షుడు కెన్నెడీగాని అతని సలహాదారులుగాని ప్రచ్ఛన్న యుద్ధానికి విముఖులుగా వుంటారని యిటీవలి పరిణామాలను బట్టి రస్వాతోగాని, సైనాతోగాని ఒక ఒడంబడికకు అమెరికా రావచ్చునని వీరు అన్నారు. వీటివలన సమస్యలను తేలికగా సాధించుకొన వచ్చునని తెలియ జేశారు.

సిద్ధిపేటలో సాహితీ సభ

సిద్ధిపేట, డిసెం 12

డిసెంబరు 4వ తేది ఆదివారంనాడు జూనియర్ బేసిక్ పాఠశాలయందు భారతీయ రచయితల సమితి సిద్ధిపేట శాఖవారిచే సాహితీసభ జరుపబడినది. భారతీయ రచయితల సమితి (ఆంధ్రప్రదేశ్), సహాయకార్యదర్శి శ్రీ పరాశరం గోపాలకృష్ణమూర్తి ఎం. ఏ. అధ్యక్షత వహించిరి.

శ్రీ ఆర్. గణేశ్వర శర్మ ప్రార్థనతో సభ ప్రారంభమైనది. "విద్యాప్రవీణ" శ్రీ కె. వెంకటాచార్యులు గారు సాహిత్యమన నేమియో నిర్వచించి సాహిత్య ప్రయోజనములను వివరించి రచయితలు భారతీయ సంస్కృతిని ప్రతిబింబించు రచనలు వెలువరచ వలసినదని ఉపన్యసించిరి. శ్రీ హరిపురం వెంకటరామయ్యగారు ఉత్తమరచనలను చేయుట రచయితల బాధ్యతయనియు, ఉత్తమ రచనలను పఠించుట విద్యావంతుల ధర్మమనియు ప్రసంగించిరి, సమితి కార్యదర్శి శ్రీ ముదిగొండఈశ్వరచరణ్ తెలుగుసారస్వతములో ఆధునికపు పోకడలను గూర్చి ఉపన్యసించిరి.

శ్రీ గోపాలకృష్ణమూర్తిగారు తమ అధ్యక్షోపన్యాసములో "చమత్కృతిజనకమై రసవంతమైనది ఏఛందస్సులోనున్నను లేకపోయినను కవిత్వమేయగుననియు, ఏసారస్వతములోనున్న మేలిమినైననుమనముగ్రహించి. మన భారతీయ సంస్కృతి ప్రతిబింబించునట్లు రచనలు చేయవలసి యున్నదనియు, సమాజమును తీర్చిదిద్దు బాధ్యత రచయితకు గూడ గలదు కావున రచయిత ఉత్తమ రచనలను వెలువరించుటలో అప్రమత్తుడై యుండవలెనని వివరించిరి.

జూనియర్ బేసిక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. నర్సయ్యగారిచే సమితి సిద్ధిపేట శాఖవారిచే నిర్వహింపబడిన వ్యాస రచన పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచబడినవి. శ్రీయుతులు పరాశరం అనంతాచార్యులు, ఎ. మురళీరామసుబ్బారావు, యం. సాలిగ్రాం, యస్. నరసింహులు, విజయమోహన్, వై. నర్సయ్యఅనువారు బహుమతులు గ్రహించిరి.

సహకారపద్ధతిపై పటుంచెర్వులో పారిశ్రామిక ఎస్టేటు

హైద్రాబాద్, డిసెం 12

స్వయం సహాయము, సహకార పద్ధతులపై మెదక్ జిల్లా పటంచెర్వులో ఒక పారిశ్రామిక ఎస్టేటును ప్రారంభించారు.

ప్రభుత్వం లైసెన్సును యివ్వటానికి సాంకేతిక సహాయము చేయటానికి ముందుకురాగా స్థానికులు ముడిపదార్థాలను యంత్రాలనుప్రయివేటు కాపిటల్‌ను సమకూర్చుకొన్నారు.

ఎస్టేటును మేనేజ్ చేయుటకుగాను శ్రీరామ్ రతన్ అధ్యక్షుడుగా, శ్రీ సి. రంగయ్య కార్యదర్శిగా, శ్రీ భవనాని కోశాధికారిగా మేనేజింగ్ కమిటీని ఎన్నుకొన్నారు.

దీనివలన చిన్న తరహా అవసరాలు తీరగలవనీ, మెదక్ జిల్లాలో దీనిలో తయారయే వస్తువులు అమ్ముడుపోగలవనీ భావిస్తున్నారు.

మున్సిపాలిటీల ఋణాలు

హైద్రాబాద్, డిసెం 12

తాండూరు మునిసిపాలిటీ రాష్ట్ర నిధులనుండి 15 వేల రూపాయల ఋణాన్ని పట్టణ కంపోస్టు స్కీము నమలు జరుపుటకు కోరినది. ఈ ఋణంతో భూమిని కొనుటకు, ఒకలారీని, పెంటకుప్పల రవాణా బండ్లను కొనుటకు మున్సిపాలిటీ ఉద్దేశిస్తున్నది.

అర్బన్ కంపోస్టు స్కీముక్రింద చీరాల మునిసిపాలిటీ 30 వేల రూపాయల ఋణాన్ని కోరింది.

రోడ్ల నభివృద్ధి పరచుటకై విజయవాడ మున్సిపాలిటీ 50 వేల రూపాయల్ని అప్పుగా కోరింది.

వైస్సాలౌన్ మున్సిపాలిటీ కూడ 16 వేలను అర్బన్ కంపోస్టు స్కీముక్రింద అప్పు మంజూరుచేయాల్సిందిగా కోరింది.

పశువైద్యాచార్య శ్రీ ఏజళ్ళ శ్రీరాములు చౌదరి సంతాపసభ

విజయవాడ, డిసెంబర్ 12

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కార్యాలయమున శ్రీ ఏజళ్ళ శ్రీరాములు చౌదరిగారి అకాల మృతికి సంతాప సభ డాక్టరు కె. వి. యస్. అవధానులుగారి అధ్యక్షతన ఈమధ్య జరుపబడింది సభలో ఆంధ్రప్రదేశ ఆయుర్వేద మహామండలి కార్యదర్శి శ్రీ కవిరాజ మోహన్ గారు మాట్లాడుతూ, శ్రీ రాములు చౌదరిగారి అకాల మరణము వలన ఆంధ్రలో దేశీయపశువైద్య ఉద్యమం. విద్యా ప్రబోధములకు తీరని నష్టము వాటిల్లినదని విచారించుచు, శ్రద్ధాంజలి ఘటించారు.

(స్వ. వి.)

"రాజ్యాంగాన్ని సవరిస్తూ అధ్యక్షుని అధికారాలను వివరించాలి"

మాజీమంత్రి శ్రీ ఎక్కోటే ప్రసంగం

హైద్రాబాద్, డిసెం 12

"భారత రాజ్యాంగ వ్యవస్థలో అధ్యక్షుని బాధ్యతలు- అధికారాలు" అనే అంశముపై మాజీమంత్రి శ్రీ గోపాలరావు ఎక్కోటే ఉస్మానియా విశ్వవిద్యాలయ పొలిటికల్ సైన్సు స్టడీసర్కిల్‌కు ప్రారంభోత్సవంచేస్తూ వుపన్యసించారు. ఆ సభకు డిపార్టుమెంటు హెడ్ శ్రీ రాజగోపాల్ అధ్యక్షత వహించారు.

శ్రీ రషీదుద్దీన్‌ఖాన్ సభకు శ్రీ ఎక్కోటేను పరిచేయముచేస్తూ శ్రీ ఎక్కోటే ప్రసిద్ధి చెందిన పౌరుడనీ, రాజకీయాలలో పొలిటికల్ సైన్సును మేళవించి గణ్యత కెక్కినవారనీ నుడివారు.

శ్రీ ఎక్కోటే మాట్లాడుతూ భారత రాజ్యాంగ సూత్రకారులు అధ్యక్షుని స్థానమొక చిహ్నరూపంగా తయారుచేశారనీ, కాని రాజ్యాంగములోని విషయాలలో వివరముగా దీనిని స్పష్టపరచి వ్రాయలేదన్నారు.

ఐరిష్ రాజ్యాంగములో అధ్యక్షుడు మంత్రివర్గ అభిప్రాయాలను కోరగలడని వారి రాజ్యాంగాన్ని గూర్చి పేర్కొన్నారు.

జర్మనీ రాజ్యాంగములో అవకతవకలు వుండబట్టే 1919లో నాజీజమ్‌కు ప్రోత్సహించినదని అన్నారు.

వీరు డాక్టరు రాజేంద్రప్రసాద్ అధ్యక్షుడుగా వుండేకాలములో మన పార్లమెంటరీ వ్యవస్థ బాగుగానే జరుగ గలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు. ప్రస్తుతము దేశములో వున్న పరిస్థితులనుబట్టిగాక భవిష్యత్తునుగూర్చి యోచించాలన్నారు.

నెహ్రూ తర్వాత ఎవరనే ప్రశ్న ఉత్పన్నము కావచ్చు. కాని రాజేంద్రప్రసాద్ అనంతరం ఎవరు. ఏమికాబోతుంద నే ప్రశ్న ఎవరూ అనుకొన్నట్లు లేదన్నారు.

ఈ సమస్యా పరిష్కారానికి శ్రీ ఎక్కోటే రెండు మార్గాలను సూచించారు. (1) వివరముగా అధ్యక్షుని అధికారాలను సూచిస్తూ రాజ్యాంగాన్ని సవరించడము, (2) ప్రజాస్వామ్య ఆచరణలో తగు రక్షణలు కల్పించటానికై ప్రజాభిప్రాయాన్ని గైకొనాలన్నారు.

న్యూజీలాండ్‌లో నూతనప్రభుత్వం

కీత్ హోలీఓకె నాయకత్వంలో

వెల్లింగ్‌టన్, డిసెంబర్ 12

ఈమధ్య జరిగిన న్యూజిలాండ్ ఎన్నికలలో గెలచిన నేషనలిస్టుపార్టీనాయకుడు కీత్‌హోలీఓకె నూతనప్రభుత్వాన్ని ఏర్పరచాడు. ఈతని వయస్సు 56 సంవత్సరాలు ఇంతకుముందు లేబర్ పార్టీకి చెందిన వాల్టర్ నాష్ ప్రభుత్వం ఉండెను.

చేతివృత్తులకైఎస్టేటు

అవకాశముంటే పరిశీలిస్తామని శ్రీ కొండా లక్ష్మణ్

హైద్రాబాద్, డిసెం 12

తగుస్థలంలభ్యమయితే చేతివృత్తుల ఎస్టేటును ఏర్పరచి ఈ కళాకారులు తమవృత్తులను సమర్థంగా నిర్వహించుకొనేందుకుతోడ్పడవచ్చునిచిన్న తరహా పరిశ్రమల మంత్రి శ్రీకొండా లక్ష్మణ్ అభిప్రాయ పడినారు.

ఓరియంటేల్ రాష్ట్రంలో యూరోపియన్‌ల అరెస్టు

లియోపాల్డువిల్లి, డిసెం 12

ఓరియంటేల్ రాష్ట్రంలోని బునియాలో పలువురు యూరోపియన్‌లో అరెస్టుచేయబడినారు.

దీనిపై సమితి అధికారులు అంటోనిగిజెంగాకు ఆక్షేపణను తెలిపినారు. ఈతను లుముంబా అనుకూల వర్గాల నాయకుడు

సిద్ధిపేటప్రభుత్వోపాధ్యాయ సంఘం

సిద్ధిపేట, డిసెం 12

సిద్ధిపేట సెక్టార్ ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘపు

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

(405.4 మీ (740 కిలోసై)

బుధవారం డిసెంబర్ 14

ఉ: 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 కె. ఆర్. ప్రేమ, కె. ఆర్. గోదామణి, 7-45సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ కామోద్, 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే), 1-00 మహిళా సమాజం మితిమీరితే: దానములో ప్రసంగము వేదవతీదేవి జయదేవుని గీతాలు మాటా మంతీ మీ ఉత్తరాలు మంగళం, 1-30 లయ విన్యాసం, 1-50 తె-వా, 2-00డి. శంకరబాయ్: ఖయాల్, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ బి వలె, 2-50 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

3-45 ఉన్నత పాఠశాలలకు, 4-15 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15ఉర్దూ కార్యక్రమము, 7-00 తె-వా, 7-15ఆంధ్రప్రదేశ్, 7-30 రేడియో వార్తావాహిని, 7-40 గీతగోవిందం, 8-00 మణిపూర్ రూపకము (విజయవాడ నుండి రిలే), 8-30 ఆంగ్ల ప్రసంగము, 8-45 డి. శంకరబాయ్: ఖయాల్ కామోద్, 9-00 అం-వా, 9-15ఉ-వా, 9-30 ఢిల్లీనుండి రిలే, 10-15 డి. శంకరబాయ్: ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హయిదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 (9720 కిలోసై)

మ: 12-30 హైద్రాబాద్ ఎ వలె 2-10 డి. శంకరబాయ్: ఖయాల్ 2-20 కె. ఆర్. ప్రేమ, కె. ఆర్. గోదామణి, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైద్రాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము జయజయ దేవహరే - అష్టపది అరటితోటలు - ప్రత్యేక కృషి ప్రసంగము ఆంధ్రలో వ్యవసాయ పరిశ్రమలు ప్రసంగం ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటి? చేయంగల విన్నపాలు, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 అం-వా, 9-15 సంగీతనాటక గీతాలు, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 శుభోదయం, 6-40 భక్తి రంజని; 7-00 తె-వా, 7-15 హైదరాబాదు వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15హిం-వా, 8-30ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే), 1-30 శిష్టు సర్వశాస్త్రి: వయొలిన్, 1-50 తె.వా, 2-00 ప్రసార సమాప్తి.

3-30 వాద్యసంగీతం, 3-45ఉన్నత పాఠశాలలకు (హైద్రాబాదు నుండి రిలే), 4-15 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా: 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 రేడియో వార్తావాహిని (హైదరాబాద్‌నుండి రిలే), 7-40గీతగోవిందం, 8-00 మణిపూర్ రూపకము, 8-30 వాద్య సంగీతం, 8-45 సన్నిహిత సంగీత సంప్రదాయములు, 9-00అం.వా, 9-15 లలిత సంగీతం: 9-30 ఢిల్లీనుండి రిలే, 10-15 శిష్టు సర్వశాస్త్రి: వయొలిన్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఆబిడ్‌రోడ్‌లోని మూసాబిల్డింగ్స్ నందు

18-12-1960 ఆదివారము జరుగు

గొప్పవేలం అమ్మకమును తప్పక దర్శించండి?

హైద్రాబాద్ నవాబుల ఫ్యాలెస్‌లనుండి సేకరించబడిన అపురూప వస్తువులు. క్యూరియోలు, పూర్వపు చైనా మూరబుల్స్ మరియు కంచు విగ్రహములు, ఇంగ్లీషుక్రాకరీ, గ్లాస్‌వేర్, ఇ.పి. వేర్, చాందిలరీలు, జాన్లైట్లు, తివాచీలు, డ్యూరీలు, ఐరన్ సేఫ్స్, ఎలక్ట్రిక్ పంఖాలు, వివిధరకముల అంలకరణ వస్తువులు మరియు డ్రాయింగ్‌డ్రెసింగ్, బెడ్‌రూమ్, ఆఫీసు ఫర్నిచర్ గలదు.

డిసెంబర్ 16, 17 తేదీలు తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్

బ్రాంచి: మూసాబిల్డింగ్, ఆబిడ్‌రోడ్, ఫోన్ నెం. 4849

మా వద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత

"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ)
(డెమ్మీసైజు 137 పేజీలు) } రూ. 3 మాత్రమే

(2) గోవిందరామాయణము
సీతావియోగము (ఉత్తరాకాండ)
(డెమ్మీసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమెనీ హాంగర్సు- నవల
(తెలుగు అనువాదము)
డెమ్మీసైజు 311 పేజీలు (పోస్టేజి వేరే) } రూ. 2-00

మేనేజరు,

గోలకొండ పత్రిక

బషీర్‌బాగ్‌రోడ్, హైద్రాబాద్.

భారతదేశ సరిహద్దులు

ప్రాంతీయ సంఘటితత్వ వ్యతిరేక ప్రచార నిరోధం

కొత్తఢిల్లీ, డిసెం 12

భారతదేశ ప్రాంతీయ సంఘటితత్వాన్ని ప్రశ్నించే వ్యక్తులను శిక్షించడానికి ఉద్దేశించే బిల్లు ఒకటి ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో ప్రతిపాదింపబడగలదని హోంమంత్రి పండిత్‌పంత్ నేడు తెలిపారు.

ఐతే ఈ బిల్లు వర్తమాన సమావేశంలోనే ఆమోదింప బడగలదని తాము చెప్పలేమని అందుకు తగ్గ వ్యవధి ఉంటుందో ఉండదోనని అన్నారు.

విమానప్రమాదంలో 17 గురిమృతి

కైరో, డిసెం 12

లుగ్జోర్‌కు ఉత్తరాన 40 మయిళ్ళ దూరంలో గత బుధవారం విమానం కూలి పడటంవల్ల 17 మంది మరణించారు. ఈ ఈవిమానం కైరోకు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

నగర వార్తలు

మున్సిపల్ వర్కర్ల చిహ్నపూర్వక సమ్మె

13 వ తేదీన జరుపబడవలసిన మున్సిపల్ వర్కర్ల చిహ్నపూర్వక సమ్మె ఉద్దేశం విరమించబడినది. లేబర్ ఆఫీసర్ సమక్షంలో ఈ నెల 9, 10 తేదీలలో రాజీ సంప్రదింపులు జరిగినవి. దీనిలో మున్సిపల్ కమిషనర్ కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు వర్కర్ల విషయమై పేకమిటి సిఫార్సులఅమలు పరచాలని వారికి రావాల్సిన బకాయాలు 1961 జనవరి ఆఖరువరకు చెల్లించాలని అంగీకరించబడినది.

జమయతుల్ ఉలేమా ఆంధ్రప్రదేశ్ శాఖ

ప్రశ్నపత్రాలకు సమాధానాలను మాతృభాషలో గాని లేక ప్రాంతీయ భాషలలోగాని వ్రాయడానికి అనుమతించే ప్రస్తుత ఆచారాన్ని కొనసాగనివ్వాలని ఉస్మానియా విశ్వవిద్యాలయ అధికారుల కోరుతూ ఒకతీర్మానాన్ని జమయతుల్ ఉలేమా ఆంధ్రప్రదేశ్ బ్రాంచి కార్యవర్గం ఆమోదించినది.

మెథడిస్టు బాయ్స్ మల్టిపర్పస్ హైస్కూలు

హైద్రాబాద్ నగరంలోని మెథడిస్టు బాయ్స్ హైస్కూలు ఉపాధ్యాయులు 35 మంది డి. పి. ఐ. నుకలసి కొన్నాళ్ళక్రితం ఒకమెమొరాండాన్ని అందచేశారు. వీరు ప్రావిడెంట్ ఫండ్, వేతనపు బకాయాలు, తమ సర్వీసుపరిస్థితుల గూర్చి ఈ విద్యాశాఖ ప్రధానాధికారికి నివేదించుకున్నారు.

వ్యవసాయ కళాశాల విద్యార్థుల విజ్ఞానయాత్ర

ఉస్మానియా విశ్వవిద్యాలయవ్యవసాయ కళాశాల విద్యార్థుల బృందము ఒకటి దక్షిణభారతం మరియు సీలోన్ దేశాన్ని 25 రోజులు పర్యటించడానికి ఈనెల 16 వ తేదీన బయలు దేరుతున్నది. ఈ జట్టులో 65 మందివిద్యార్థులు ఉన్నారు వీరికి ఈకళాశాల లెక్చరర్‌లు డాక్టర్ అప్పారావు, సత్యనారాయణ, కృష్ణస్వామి నాయకత్వం వహిస్తారు.

మెదక్ డివిజన్ అటవీశాఖ కంట్రాక్టర్ల సంఘం

హైద్రాబాద్, డిసెం 12

"హైద్రాబాద్‌లో శ్రీ పార్థి శంకరయ్య (అటవీ కంట్రాక్టరు) అధ్యక్షతను సమావేశమైనప్పుడు డివిజన్ "మెదక్ అటవీ శాఖ కంట్రాక్టర్ల" సంఘం ఏర్పాటు చేయవలయునని ఏకగ్రీవముగా తీర్మానించబడినది. శ్రీ జి రాంలింగారెడ్డి. (అధ్యక్షులు మరియు కోశాధ్యక్షులు) శ్రీ అహమ్మద్ అలీ (ఉపాధ్యక్షులు) శ్రీ జి. వి విఠల్ రావు (కార్యదర్శి) శ్రీ విఠల్ రెడ్డి (సహాయ కార్యదర్శి) గాను క్రిందివారు సభ్యులుగాను ఎన్నుకోబడినారు.

శ్రీయుతులు సయ్యద్ హుస్సేన్, నిరాంజల్లా, చవిటి మాణిక్యరావు, రంగారెడ్డి, టి. వెంకటరెడ్డి, గులామ్ మొహియుద్దీన్, జగన్నాథరెడ్డి, వి. రాజారాం, రాధాకిషన్, రాజిరెడ్డి, శివరాంరెడ్డి.

కాంగో వ్యవహారంలో అమెరికా పాత్ర

ఆఫ్రికన్ జాతీయనాయకుల విమర్శ

లండన్, డిసెం 12

ఆఫ్రికన్ జాతీయ నాయకులు ఇక్కడ ప్రదర్శనలు జరిపి కాంగోలో పదవీభ్రష్టము చేయబడిన పాట్రిస్ లుముంబాను విడుదల చేయవలసినదిగా కోరారు. సమితి కార్యదర్శి హామర్ షెల్డు రాజీనామా ఇవ్వాలని అమెరికా సామ్రాజ్యవాదులు కాంగో వ్యవహారాలను ఇంకాక్లిష్టము చేస్తున్నారని విమర్శించారు.

అంతర్జాతీయ శిశుసంక్షేమనిధి

బ్రిటన్ విరాళం ఈయేడు

పౌ 3,55,000

లండన్, డిసెంబర్ 12

ఐక్యరాజ్యసమితి తాలూకు అంతర్జాతీయ శిశు సంక్షేమనిధికి ఈయేడు పౌ 3,55,000 విరాళముగా ఇచ్చింది బ్రిటన్ అంటే కిందటి సంవత్సరము కంటే పౌ1,00,000 ఎక్కువ విరాళం ఇచ్చింది బ్రిటిష్ ప్రభుత్వము. కిందటి సంవత్సరము యీనిధికి ప్రభుత్వము ఇచ్చినవిరాళంకాక ఇంకో పౌ20,000 పాఠశాలలూ, దాతలూ తదితరులూ ఇచ్చారు.

గిరిజనుల ప్రత్యేక రాష్ట్రి వాంఛ

తీర్చబడదని లోకసభలో కేంద్ర హోంమంత్రి ప్రకటన

కొత్తఢిల్లీ, డిసెం 12

అస్సాంలో కొండ జిల్లాలతో ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పరచడం సముచితం కాదని భారత ప్రభుత్వం భావిస్తున్నదని ఇట్టి రాష్ట్రం ఆచరణ సాధ్యం కాకపోగా కొండప్రజల ప్రయోజనాలకు భంగకరమని కేంద్ర హోంమంత్రి పండిత్ పంత్ నేడులోక సభలో ప్రకటించారు,

ఈ సందర్భంలో వేయబడిన ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ పంత్ కొండ ప్రాంతాలలో ప్రాంతీయ మరియు జిల్లా కౌన్సిళ్ళకు ఎక్కువ అధికారాలు ఇవ్వబడగలవన్నారు. ఇంకా కొండ ప్రజల వాంఛితాల ఈడేర్పడానికి ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో మరికొన్ని సంస్కరణల ప్రవేశపెట్ట దలుస్తున్నదని తెలిపారు.

శ్రీ ఎ. కె. చాందా మూడవ ఫైనాన్స్ కమిషన్ చైర్‌మన్‌గా నియామకంపై ప్రశ్న

కొత్తఢిల్లీ, డిసెంబర్ 12

రిపైర్డు కంట్రోలర్ ఆడిటర్ జనరల్ ఎ.కె.చందాసుమూడవఫైనాన్స్ కమిషన్ అధ్యక్షునిగా నియమించడం ఏమాత్రం రాజ్యాంగ వ్యతిరేకము కాదని లోకసభలో నేడు ఒకప్రశ్నకు సమాధానముగా ఆర్థిక మంత్రి శ్రీ ముంరార్జీదేశాయి తెలిపారు.

రోహ మహిళామండలి భవనానికి రాష్ట్రపతి శంకుస్థాపన

రోహ, డిసెం 12

రోహ మహిళా మండలి భవనానికి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ నిన్న శంకుస్థాపన చేశారు. ఈ భవన నిర్మాణానికి రు. 30 వేలు అవుతుంది. దీనిలో ఒక బాలమందిరము మహిళలకు చేతిపనుల విభాగము ఏర్పరచబడుతవి.

"దక్షిణాఫ్రికాప్రభుత్వం జాతి విద్వేష విధానం

అంతర్జాతీయ న్యాయవేత్తల సంఘం విమర్శ

జెనీవా, డిసెం 12

అంతర్జాతీయ న్యాయవేత్తల సంఘం, వారుతమనివేదికలో దక్షిణాఫ్రికా ప్రభుత్వం వర్ణ విచక్షణతో కూడిన విధానాన్ని అనుసరిస్తోందని వెల్లడించారు. ఈ విధానంవల్ల ఆ దేశంఅల్లకల్లోలమై విద్రోహకరశక్తుల ప్రాబల్యం ఎక్కువయిందని కూడ తెలియజేశారు.

వర్ణరహిత విధానంతో ఆ ప్రభుత్వం ఒక మార్గాన్ని అనుసరించాలనీ, రాజ్యాంగ వ్యవస్థలో ఇందుకు మార్పులు తేవాలనికూడా పేర్కొన్నారు.

అంతర్జాతీయన్యాయవేత్తలసంఘం ఏ ప్రభుత్వ పక్షానికీ రాజకీయ పక్షానికీ చెందిందికాదు. ఈ సంఘానికి 80 దేశాలకు చెందిన న్యాయవాదుల న్యాయకాంక్షాపరుల మద్దతుగలదు. ఈ న్యాయవేత్తల సంఘం పొందు పరచిన నివేదికను ఐక్యరాజ్య సమితికి, ప్రపంచంలోని అన్ని దేశాల ప్రభుత్వాలకు వాటి ప్రతులను అందజేశారు. ఆ నివేదిక 'దక్షిణాఫ్రికా ప్రభుత్వము- న్యాయ పరిపాలన' అనే శీర్షికతో ప్రచురింపబడినది.

అఖిల భారత షెడ్యూల్డుకులాలు తెగల లెజిస్లేచర్ల సదస్సు

గ్రీన్‌లాండ్స్‌లో ఆహ్వాన సంఘ సమావేశం

హైదాబాద్, డిసెం 12

అఖిలభారత షెడ్యూల్డు కులాలు తెగల లెజిస్లేటర్ల కన్వెన్షన్ ఆహ్వాన సంఘం శ్రీ వి. కూర్మయ్యఅధ్యక్షతన సమావేశమై వివిధ ఉపసంఘాల ఏర్పరచినది.

ఈ కన్వెన్షన్‌ను ప్రారంభించడానికి భారత ప్రధాని నెహ్రూ అధ్యక్షత వహించడానికి కేంద్ర రైల్వేలమంత్రి శ్రీ జగజీవన్ రామ్ అంగీకరించారు.

గ్రీన్‌ల్యాండ్స్‌లో జరిగిన ఈసమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య 47గురు హరిజన గిరిజన శాసనసభ్యులు హాజరైనారు. వీరంతా సదస్సుకై విరాళాల సేకరించడానికి అంగీకరించారు. ఈ కులాలు తెగలకు చెందిన 400 లెజిస్లేటర్లు సదస్సుకు హాజరు కాగలరని ఆశింపబడుచున్నది.

రష్యానుంచి దిగుమతి చేసుకున్న కిరోసిన్

ఇబ్బందులు తొలగినవని

శ్రీ మాలవీయ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెం 12

రష్యానుంచి యిటీవల దిగుమతి చేసుకున్న కిరోసిన్ ఆయిల్ అమ్మకం సంతృప్తికరంగా కొనసాగుతున్నదనీ, ప్రయివేటు చమురు కంపెనీలు పెద్ద మొత్తాలలో కొనేవారికి ధరలు విపరీతంగా తగ్గించినందున, రాష్ట్రస్థాయిలో కొంతమంది వాడకందార్లు ఈ పోటీయొక్క దీర్ఘకాలిక పరిమాణాలను అర్థంచేసుకోక వెనక్కుతీస్తున్నందున మొదట్లో అమ్మకం తగ్గిందనీ కేంద్రగనులు, చమురు వ్యవహారాల మంత్రి శ్రీ కె. డి. మాలవీయ ఈ మధ్య రాజ్యసభలో శ్రీ దయాభాయ్ పటేల్, ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియచేశారు.

ఇండియన్ ఆయిల్ కంపెనికిరష్యా నుంచి హైస్పీడు డీసెల్ నూనె తెచ్చిన మొదటి నౌక 1960 ఆగస్టులో వచ్చినదనీ, కిరోసిన్ ఆయిల్ తెచ్చిన రెండవ నౌక నవంబర్ 7న వచ్చినదనీ, శ్రీ మాలవీయ శ్రీ యస్. సి. దేబ్ ప్రశ్నకు చెప్పిన సమాధానంలో వెల్లడించారు.

వాటి అమ్మకం పంపిణీలకుబాధ్యత వహించే ఇండియన్ ఆయిల్ కంపెనీ ఆ ఉత్పత్తులను ఆర్థికంగా లాభసాటి సరఫరా ప్రాంతాలలో మార్కెటు చేయగలదనీ, ఆ కంపెనీ తమకు లాభసాటి ధరలకే వాటిని విక్రయిస్తుందనీ అవసరమైతే ప్రయివేటు వ్యాపారులకు ఏజెన్సీలు యిస్తుందనీ, అందువల్ల రాష్ట్రాలవారీ కోటాను నిర్ణయించే ప్రసక్తి లేదని శ్రీ మాలవీయ శ్రీ నవాబ్‌సింగ్ చౌహాన్ ప్రశ్నకుచెప్పిన సమాధానంలో పేర్కొన్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వం రష్యా నుంచి వచ్చిన డీసెల్ నూనె సహకార సంఘాలద్వారా సరఫరాకు ప్రోత్సహించడానికి సిద్ధంగా వున్నదనీ, అయితే యీ విషయంలో కేంద్ర ప్రభుత్వం సలహా ఏమీ యివ్వలేదనీ శ్రీ మాలవీయ శ్రీ పి. యన్. రాజభోజ్ ప్రశ్నకు సమాధానం చెప్పారు.

రాజేంద్రనగర్ సమితి ప్రభుత్వోపాధ్యాయ సంఘం

హైద్రాబాద్, డిసెం 12

రాజేంద్రనగర్ సమితి ప్రభుత్వోపాధ్యాయ సంఘ కార్యవర్గ సమావేశం గతవారం నార్సింగ్‌లో జరిగినది. ఉపాధ్యాయులుగా నియమింపబడిన మెట్రిక్యులేట్లకు రు 45-120 స్కేలు ఇవ్వాలని కోరబడినది. వీరు అంతా సమితి స్టాండింగ్ కమిటీలో చేర్చబడాలనికూడాఅభ్యర్థించబడినది.

చారిత్రక అవశేషాల పరిరక్షణ చట్టం

హైదరాబాద్, డిసెం 12

1958 సంవత్సరపు పురాతన చారిత్రక స్థలాలు,శిథిలాలు మరియు చారిత్రక చిహ్నాల చట్టం క్రింద నేరాలు చేసే వ్యక్తి తైనారు. 2 వేలమేరకు జరిమానా విధించడానికి రాష్ట్రంలోని మొదటి తరగతి మెజిస్ట్రేట్లందరికి గవర్నర్ అధికారాల ఇచ్చారు.

మహబూబ్ నగర్‌లో చేనేతవారం

మహబూబ్‌నగర్, డిసెం 12

ఇక్కడ చేనేత వారానికి కలక్టరు సయ్యద్ ఖాజా మహబూబ్ హుసేన్ ప్రారంభోత్సవము చేశారు. ఈ సందర్భముగా ఒక ఎగ్జిబిషన్ గూడా ఏర్పాటు చేయబడినది.

మహబూబ్‌నగర్ జిల్లాలో గల వివిధ పరిశ్రమలను కలక్టరు ప్రస్తావించారు. చేతివృత్తులకు ఈ జిల్లా ప్రసిద్ధి గన్నదని కళాకారులు వీని అభివృద్ధికి ఇంకా కృషి చేయాల్సి ఉన్నదని అన్నారు.

సవరణ

మూడవ ప్రణాళిక విషయంలో రాష్ట్రానికితీరని అన్యాయం జరిగినదని రాష్ట్ర ప్రణాళికల మంత్రి శ్రీ పిడతల ప్రకటించినటుల నిన్నటి పత్రికలో వతాక శీర్షికతో ప్రచురితమైన వార్త సరియైనది కాదు ,ప్రణాళికా మంత్రి ఆంధ్రప్రదేశ్‌కు ఎట్టి అన్యాయం జరుగలేదనే తెలిపినారు. పాఠకులు గమనింప ప్రార్థన. గో.వ.సం.

పానీయ పాకపాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమిషన్ ఏజంట్ ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు

ఫోన్ నెం. 4412

హైదరాబాద్, డిసెంబర్ 12

(క్వింటల్ ధరలు)

నానకరాంలు	50-20 52-00
గర్కులు	41-50 43-50
పాలకుర్కులు	47-00 50-00
24 నంబర్లు	64-30 66-00
బంగారుతీగెలు	60-70 65-00
గుజ్జులు	51-00 53-00
గొట్టెవియ్యం	40-00 42-00
కుసుమవియ్యం	58-00 59-10
దొడ్డువియ్యం	48-20 50-90
సెంబర్లు కొ॥	51-00 53-80
సాంబర్లు	62-50 66-00
కొత్తసాంబర్లు	54-00 57-00
నూకలు	32-00 44-00
వరంగల్ సాం॥	72-00 73-00
బన్సీగోధుమలు	62-00 65-00
కుస్మలు	60-00 64-00
కందులు పెద్దవి	40-00 43-00
కందులు చిన్నవి	38-00 42-00
మినుములు	40-00 48-00
సెనగలు	47-00 48-00
తెల్లం కొ॥	36-00 50-00
పెసళ్ళు కొ॥	40-00 46-00
తెల్లజొన్నలు	37-50 47-50
పచ్చజొన్నలు	81-50 84-75
మిరపకాయలు	135-00 180-00
పసుపు	100-00 108-00
ఉల్లిగడ్డ కొ॥	15-00 26-00
చింతపండు కొ॥	45-00 90-00
నల్లపులువలు	37-00 42-00
తెల్లనువ్వులు	108-00 120-00
నద్దలు	40-00 42-00
పెద్ద కందిపప్పు	60-00 66-00
సెనగపప్పు	53-50 58-00
పెసరపప్పు	56-25 57-15
మినుపపప్పు	60-00 60-75
అముదాలు	66-00 67-00
లంకపిండి	62-50 64-30
ఇలాతిదాన చు॥ 1కి	73-00 75-00
యెర్రనువ్వులు	104-00 108-00
యెర్ర జొన్నర్లు	50-00 51-00

క్విట్‌లో ధరలు

అల్లం	50-00 55-00
యెల్లిగడ	38-00 50-00
పల్కున సెనె	182-50
ధనియాలు కొ॥	80-00 105-00
శర్కరతి శోధుమలు	
లంకపప్పులు	39-00 40-00
యెర్రగోధుమలు	48-50 50-00
పత్తిగింజలు	34-50 35-50
శర్కరతీలు	68-00 80-00
లంకపపు	39-00 40-00

ఈవ్యాపారము యీరోజు అయినరలు వ్రాయింపరాము. గిట్టిన సరుకులు పనచ్చును; తెప్పించుకో వచ్చును.

ఆంధ్రప్రదేశ్ లోని జిల్లా గ్రంథాలయ సంఘములు

అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం

పటమట, డిసెం 12

ఈమధ్య పటమట లంకలోని శ్రీ సర్వోత్తమభవనములో ఉత్సాహవంతముగా పైసభలు జరిగినవి. విశాఖపట్నం, ఉభయగోదావరులు, కృష్ణా, గుంటూరు. అనంతపురం, కర్నూలు, హైదరాబాదు, కరీంనగరం, ఖమ్మం మెట్టు, నల్లగొండ జిల్లాల నుండియు, హైదరాబాదు నగరము నుండియు, శాఖాసంఘముల అధ్యక్ష కార్యదర్శులతోపాటు ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యనిర్వహణసమితి సభ్యులు. ఆంధ్ర గ్రంథాలయ ట్రస్టు అధ్యక్ష కార్యదర్శులు, మరికొందరు ప్రత్యేకాహూతులు గూడా ఈ సమావేశములో పాల్గొన్నారు, ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయసంఘ అధ్యక్షులు శ్రీ కోదాటి నారాయణరావు బి. ఎ. యల్.యల్.బి. గారధ్యక్షత వహించినారు.

వరంగల్లులో హరిజన మహాసభ

వరంగల్, డిసెం 12

హరిజన మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ పి. కోర్నె ఆహ్వాన సంఘ సభ్యుడు శ్రీ వై. కె. దాసయ్య అసెంబ్లీ సభ్యులు, జిల్లా కాంగ్రెసు నాయకులు శ్రీమతి కనకరత్నమ్మ జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు, శ్రీ ఇ. వెంకట్రామనర్సయ్య జిల్లా పరిషత్తు అధ్యక్షులు, శ్రీ ఏపూరిఅమ్మారెడ్డి, లేతి కేశవరెడ్డి, శ్రీ గోగా రామలింగం. శ్రీ మందసాయిలు ప్రభృతులు యీనెల 1 వ తేదీన హైద్రాబాదులో అసెంబ్లీ డిప్యూటీ స్పీకరును కలుసుకొని, హరిజన మహాసభ విషయమై చర్చించి పెద్దయెత్తున జరుపుటకు తీర్మానించిరి, 18వ తేదీన జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు కనకరత్నమ్మ అధ్యక్షతన సమావేశమై ఉపసంఘముల నియమించుటకు ఏకగ్రీవముగా తీర్మానించిరి.

లావోస్‌లో సంరక్షక ప్రభుత్వం

వామపక్షీయులచే ఏర్పాటు

వియంటేన్, డిసెం 12

లావోస్ తటస్థ ప్రధాని ప్రిన్స్ సౌవన్నఫామా గత గురువారం తన కుటుంబం మరియు ఆర్గురు మంత్రులతో కాంబోడియా రాజధాని ఫ్నాంపెన్‌కు వెళ్లిపోయిన కారణంగా లావోస్ ప్రభుత్వంలోని నల్గురువామపక్షసభ్యులు తామే సంరక్షక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినటుల ప్రకటించారు. ఈ ప్రభుత్వానికి సోవియట్ విమానాలు సైనిక సామగ్రిని ఇతర అవసరవస్తువుల చేరచేస్తున్నాయి.

శివాజి చిత్రపటం

పూనావిశ్వవిద్యాలయ హాలులో ఆవిష్కరణ

పూనా, డిసెం 22

నేటి ఉదయం పూనా విశ్వవిద్యాలయహాలులో రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఛత్రపతి శివాజి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

శివాజీ మహారాజ్ భారతీయ మహాపురుషులలో ఒకరని ఉత్తమ భారత సాంప్రదాయాలను పునాదుల వేశారని వారిధైర్యసాహసాలు సద్గుణాలు నిరుపమానమైనవని అన్నారు.

ఉప్పునీటిని మంచి నీరుగా మార్చే యంత్రాలు

న్యూయార్క్, డిసెం 12

కాలిఫోర్నియా రాష్ట్రంలో పాయింట్‌లోమా అనే చోట, ఉప్పునీటిని మంచినీరుగా మార్చే ఒక యంత్రాన్ని ప్రయోగం నిమిత్తం ఏర్పాటుచేయటానికి అమెరికా విదేయాంగశాఖ వెస్టింగ్ హౌస్ ఎలెక్ట్రిక్ ఇంటర్నేషనల్ కంపెనికి కాంట్రాక్టు ఇచ్చింది. ఈ కంపెనీ ఇదివరకు ప్రపంచంలో కొన్ని చోట్ల ఇటువంటి యంత్రాలు ఏర్పాటు చేసింది.

ఒరియంటల్ కాలేజి, నారాయణ గూడాలో డిసెంబర్ 17 న "సూరదాసు యొక్క రాధ" అన అంశంపై ఉస్మానియా యూనివర్సిటీలోని హిందీ రీడరుగా పనిచేయుచున్న డాక్టరు రాజ్‌కిశోర్ పాండే ఉపన్యసిస్తారు. దీనికి నానక్‌రామ్ భగవాన్‌దాస్ కాలేజి ప్రిన్సిపాలు డాక్టరు వంశీధర విద్యాలంకార్ అధ్యక్షత వహిస్తారు.

నేటి రాత్రి నేటి రాత్రి

ఎం. ఆర్. ఎం. ప్రొడక్షన్స్ వారి

మావూరి అమ్మాయి

(తెలుగు)

తా॥ సావిత్రి, గణేష్, దేవిక.

లిబర్టీ హైదరాబాద్

ప్రకాష్ మంగల్‌హాట్, హైదరాబాద్

అలంకార్ సికింద్రాబాద్

ఆటలు: 6-0, 9-30.

ఉన్నత తరగతులకు అడ్వాన్సుబుకింగ్ గలదు,

(Trupix) —కర్నాటక ఫిలిమ్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

భక్తిమహిమ మరచిన ప్రజానీకానికి దైవచింతనగుర్తుచేయు చిత్రం.

విఠల్ ప్రొడక్షన్స్ వారి:

కనకతార

పూజా మహిమ

తా॥ కాంతారావు, రాజనాల, ముక్కామల, సత్యనారాయణ, బాలకృష్ణ, కృష్ణకుమారి, మీనాకుమారి, అన్నపూర్ణ, ఆరోనిలక్ష్మి.

కమల్ చాగర్‌ఘాట్

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥

రాహత్ ముషీరాబాదు. చిత్ర నికింద్రాబాదు.

ఆటలు: 6-00, 9-30 గం॥

లక్ష్మి వరంగల్.

పూర్వపు ఒడంబడికప్రకారం కమల్ లో 3 రోజులు మాత్రమే నడుచును.

(Nima) —పూర్ణా రిలీజ్.

నేడే చూడండి! నేడే చూడండి!!

పద్మిని ప్రదర్శించిన దశావతార నృత్యమును కనులార గాంచి తరించండి!

కృష్ణా పిక్చర్సు

దేసింగురాజు

కథ

దీపక్ మహల్ హైద్రాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాదు

ఆటలు: 6-00 మరియు 9-30 గం॥

(Trupix) —శ్రీ ఫిలింస్ రిలీజ్.

నేటిరాత్రి నేటిరాత్రి

రిపబ్లిక్ ఫిలిమ్స్ కార్పొరేషన్

కోహినూర్

తా: దిలీప్‌కుమార్, మీనాకుమారి, జీవన్.

అశోక్ హైద్రాబాద్

అజంతా సికింద్రాబాద్

జమ్‌ఖుద్ మహల్ హైద్రాబాద్

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

నైజాంలో భగవాన్‌దాస్ లక్ష్మీచంద్-సికింద్రాబాద్ వి డు ద ల.

నేటిరాత్రి నేటిరాత్రి

జోహార్ ఫిల

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, డిశంబరు 9

ప్రారంభం	32
ముగింపు	32

పళుగ్రామం బాగా పెరిగియున్నట్టి 212 ఎకరముల 29 గుంటలభూమి

వేలం అమ్మకము

నగరమునకు 15 మైళ్ళ దూరములో పంపాబాద్ సమీపమున నార్ భోరా గ్రామములో కంచ బాలమ్ రాయ్ అను పేరుతోగలదు. సుల్తాన్ జహాన్ బేగం వె ర్సెస్ జహీర్ యార్ జంగ్ కేసు నెం.7 of 1958 యొక్క హైకోర్టు ఉత్తరువు ప్రకారము 24-12-1960 ఆదివారం సా॥ 2-00 గం॥ వేలములో విక్రయించ బడును.

పై సుదాహరించిన వివరములు గల భూమివద్ద మాచే యొక్కువ పాటదారునకు విక్రయించబడును. వివరములుగల కరపత్రములు పంచిపెట్ట బడుచున్నవి.

జె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్ ఫోన్ నెం. 5111.

16-12-60 శుక్రవారం విడుదల

వర్ణనాతీతమైన అసమాన అద్భుత ఘట్టములచూచి ఆనందించుటకు నిరీక్షించండి!

ఈ గిల్ ఫిలిమ్స్

సింగపూర్

తా॥ పమ్మికపూర్, పద్మిని, మరియు మెనడె, శశికల, మదన్‌పురి కె. ఎన్. సింగ్, విలిన్, హెలెన్ మరియు ఆగ.

దర్శకత్వం: శక్తి సామంత్. సంగీతం: శంకర్ జైకిషన్.

రాయల్ హైద్రాబాదు. కృష్ణా హైద్రాబాదు.

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 గం॥

అలంకార్. సికింద్రాబాదు.

శుక్ర, శని 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
ఆదివారం 4 ఆటలు: 12-30. 3-30, 6-30, 9-30 గం॥

రాయల్ మరియు అలంకార్‌లలో ప్రవేశరుసుము:
రు. 3/-, 2-50, 2/-, 1-50, 1-00, 0-50,
కృష్ణాలో రు. 1-50, 1-25, 1-00, 0-75, 0-50.

రాయల్ మరియు అలంకార్ థియేటర్లలో ఉ॥ 11-0 నుండి 1-0 గం॥ ఆటల సమయములలో హెచ్చు తరగతులకు అడ్వాన్స్ బుకింగ్.

(Trupix) —మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

సకల మానవులకు హక్కులు స్వేచ్ఛలు

ఉన్నప్పుడే సమితి హక్కుల ప్రణాళికకు సార్థకత అని శ్రీ రెజో పెజీన్ అభిభాషణ

మద్రాసు, డిసెం 12

సమితి ధర్మ ప్రణాళికలో ఉటంకించబడిఉన్న అన్ని హక్కులూ స్వేచ్ఛలూ ప్రపంచం అంతటా మానవులందరికీ లభించిననాడే ఆ సూత్రాలకు సార్థకత అని యు. ఎన్. ఐ. ఎన్. డైరెక్టరు రెంజో పెజీన్ నెల్లూరు రోటరీ క్లబ్బులో "మానవ స్వత్వాలు" అనే అంశంమీద ఉపన్యసిస్తూ అన్నారు.

మానవ స్వత్వాలపట్ల లోకంలో అందరికీ గౌరవం ఏర్పడేట్లు చేయటం సామాన్యమైన పని కాదు. అని అంటూ, "ఈనాటికీ నిరంకుశత్వం అనేది ఉన్నదని అంగీకరించవలసి రావటం నేటి నాగరికతకు విపారపూరితమైన మచ్చవంటిది. మానవుని హక్కులను కాపాడటమనే సమితి బాధ్యత ప్రపంచ వ్యాప్తంగా జరిగే మార్గదర్శక కృషి, దేశాలన్నీ సమితి ప్రమాణానికి చేరుకునేలోగా విద్యద్వారా, నచ్చచెప్పటంద్వారా, సమాచార వినిమయంద్వారా చేయవలసిందేంతో ఉన్నది అన్నారు శ్రీ పెజీన్.

ఈ డిసెంబరు 10 తో సమితి మానవ స్వత్వాల ప్రకటనను ఆమోదించి 12 సంవత్సరాలు నిండుతున్నది. ఈ సందర్భంలో శ్రీ పెజీన్ ఉపన్యాసం ఏర్పాటయింది.

సమితి స్వత్వాల ప్రకటన నైతిక ప్రాబల్యాన్ని గురించి శ్రీ పెజీన్ మాట్లాడుతూ అనేక దేశాల రాజ్యాంగ చట్టాలలోనూ, శాసనాలలోను, పరిపాలనా పద్ధతులలోను, కోర్టుల తీర్పులలోను, అంతర్జాతీయ వ్యవహారాలలోను ఈ ప్రకటనలోని సూత్రాలు ప్రతిబింబిస్తున్నవన్నారు.

మానవ హక్కుల రంగంలో సమితికి శ్రద్ధగల మరొక అంశం స్త్రీలకు కూడా సమాన హక్కులు ఉండాలనేది అని అంటూ, అనేక దేశాలలో స్త్రీల పరిస్థితులను మెరుగు పరచటంలో ఎంతో కృషి జరిగిందన్నారు.

ప్రత్యేకంగా ఆసక్తి కల్పించే సమితి మానవ హక్కుల కార్యక్రమం సభ్య దేశాలు తమ క్రిందగల టెరిటరీలలో మానవ హక్కుల అభివృద్ధిని గురించి సమితికి తెలుపవలసిందిగా కోరటం. ఈ కార్యక్రమం అమెరికా పూనికపై రూపొందినది కావటం మాకు గర్వకారణం అన్నారాయన.

ఇండియా, అమెరికా దేశాలలో మానవ హక్కులకు సంబంధించిన సంప్రదాయాలు ఈ రెండు దేశాల ప్రజలకు గర్వకారణం కాదగినవిగా ఉన్నవి. అని అమెరికా సమాచార కార్యాలయం డైరక్టరు అన్నారు.

"వ్యక్తి గౌరవాన్ని, పవిత్రమైన అతని హక్కులను నిలబెట్టటానికి మన ఉభయ దేశాలలో చేసుకొన్న నిర్ణయం తిరుగు లేనిది. కొన్ని సత్యాలు స్వయం సాక్షీభూతమయినవనీ- సకల మానవులూ సృష్టిలో సమానులనీ, సృష్టికర్త వారికి అన్యాక్రాంతం కానిరీతి కొన్నిహక్కులు ప్రసాదించాడని. జీవితం స్వేచ్ఛా, సౌఖ్యాన్వేషణ హక్కు, ఇటువంటివని అమెరికన్ స్వాతంత్ర్య ప్రకటనవక్కాణిస్తున్నది.

భక్తి విక్రమార్క

శాయ్ టాకీస్- బొల్లారం రీగల్ ఖైరతాబాద్.

నేడు 2 ఆటలు: 6-0, 9-30.

మరియు హైహింద్- సూర్యాపేట్ ప్రేమ్- నల్గొండ,

— అమర్ పిక్చర్స్ విడుదల.

హుజూరాబాద తాలూకా వెనుకబడిన తరగతుల సంఘం

హుజూరాబాదు, డిసెం 12

శ్రీ బి. రాములు అధ్యక్షులు కరీంనగరంజిల్లా వెనుకబడిన తరగతుల సంఘ అధ్యక్షతన దాదాపు 200 తాలూకా కార్యకర్తలు సమావేశమైనారు.

శ్రీ ఇ.యన్. రాజుగారు స్వాగత ఉపన్యాసములో ఉన్నత వర్గాలవారి విధానము మరియు వెనుకబడిన తరగతుల కష్టాలను విపులీకరించిరి.

శ్రీ బి. వెంకటరామయ్య గారు వెనుకబడిన తరగతివారందరు తాలూకా కమిటీగా యేర్పడి సమైక్యతగా నుండుటకు సూచించిరి.

శ్రీ బి. సీతారామనాయుడుగారు వెనుకబడిన తరగతుల వారలు యేలాంటి పోటీలు కలుగజేసుకోవలదని తెలిపిరి.

శ్రీ వనం వెంకటరామయ్యగారు అడ్‌హాక్ కమిటీలుతాలూకాతోపాటు జిల్లాకులవారిగా ఉపకమిటీలు వుండుట అవసరమని ఉదాహరించిరి.

శ్రీ డి. రంగారావుగారు తెలంగాణాలోని హుజూరాబాదు ప్రాముఖ్యమునుప్రశంసించిరి. యీ తాలూకా అడ్‌హాక్ కమిటీయేర్పడి శ్రద్ధతోపని చేసినయెడల ప్రభుత్వమునుండి తగిన గ్రాంట్సులను పొందవచ్చునని రి. మరియు యీ తాలూకాపేర లెదర్ సొసైటికి తగినగ్రాంట్సు అలాటుచేయబడినదని సూచించిరి. యిట్టిది ఉపయోగవడునట్లు చూడగలందులకు తెలిపిరి.

శ్రీ దాసరి బాలకిష్టంగారు వెనుకబడినతరగతుల కులాలు అరువదినాల్గు అని పద్యముమ చదివిరి. మరియు జనరల్ ఎన్నికలలో బ్యాకువర్డువారిని అభ్యర్థిగా తీసుకరావటం అవసరమని సూచించిరి.

శ్రీ బి. రాములు (జిల్లా వెనుకబడిన తరగతుల సంఘం) అధ్యక్షులవారు యీసభలో ఉపన్యసించిన వారలను ప్రశంసించిరి. ప్రభుత్వములో వెనుకబడిన తరగతులవారికి న్యాయం చేకూర్చుటకు గౌ॥ శ్రీ దామోదరం సంజీవయ్య ముఖ్య మంత్రిగారు మరియు శ్రీ కొండాలక్ష్మణ్ శ్రద్ధగా పూనుకొనుచున్నారని నుదహరించిరి. ప్రభుత్వ వెర్గునుండి వెనుకబడిన తరగతుల వారికి న్యాయమయిన కోటా అలాటు అయ్యేటట్టు పూనుకోవలసి యున్నదనీ తెలియజేసిరి. మరియు రాబోయే పంచాయతీలలో వెనుకబడినవారికి తగు ప్రాతినిధ్యం లభించే విధానమును యొనర్చుటకు తాలూకా కార్యకర్తలు సభ్యతగా కృషిచేయవలెనని నుదహరించిరి.

తాలూకా అడ్‌హాకు కమిటికి ఈ దిగువ వారిని ఏకగ్రీవముగా ఎన్నుకోబడిరి.

ఇ. యన్. రాజు ప్రెసిడెంటు, బి. వెంకటయ్య వైస్ ప్రెసిడెంటు, కె. మధుసూదన్ వైస్ ప్రెసిడెంటు, మహమ్మద్ ఇస్మాయిల్ జనరల్ సెక్రెట్రి, టి. రాజయ్య జాయింటు సెక్రెట్రి, పి. వీరమల్లయ్య జాయింటు సెక్రెట్రి, దాసరి బాలకిష్టయ్య కోశాధిపతి, మరో 16 గురు కార్యవర్గ సభ్యులు ఎన్నుకోబడినారు.

చుంచుపల్లి సర్‌పంచ్ అక్రమాలు

చుంచుపల్లి, డిసెం 12

ఇల్లెందు తాలూకా చుంచుపల్లి గ్రామ సర్‌పంచ్ అక్రమములను గూర్చి ఉపసర్‌పంచ్ శ్రీ బి. బాలు గారు యీ దిగువ ప్రకటన చేయుచున్నారు.

చుంచుపల్లి గ్రామ సర్‌పంచ్ గారి అక్రమాలు దినదినం ఎక్కువవుచున్నవి. సంఘం ఆస్తిని వారు దుర్వినియోగం చేయుచున్నారు. ఈ విషయంపై ఉన్నత అధికారులకు తెలుపుకొనుట జరిగినది. సంఘం తాలూకు డబ్బు తన స్వంత ఉపయోగంలో వుంది. చట్ట ప్రకారం బ్రెజరీలో జమకట్టించజాలకున్నారు. బందెపన్నులలో చాలా అక్రమములు జరుగుచున్నవి. పశువులకు పన్నులు ప్రజలు చెల్లించగా చెల్లించిన డబ్బుకు రశీదులు యివ్వబడుట లేదు. యీ విధముగా ఎంతోడబ్బు వారుకాజేయుచున్నారు. బందెరిపేరింగులకు గాను సంఘం నుండి డబ్బు మంజూరీగైకొని ఆ పనులు పూర్తిచేయించ కుండా డబ్బు సంఘ ఖాతాలో ఖర్చువ్రాసి అక్రమముగా తీసుకొనినారు. రిపేరింగులు చేయించ నందున ప్రజలు పశువులను తేజాలక పోవుచున్నారు. పశువులను ప్రజలు బందెకు తీసుకొని వస్తే కాళ్ళతో కట్టిపోవలసిన పరిస్థితులు కలుగుచున్నవి. దాదాపు 6 మాసాల నుండి సంఘ సమావేశాలు జరుగుటలేదు. ప్రజా సమస్యలు అధికముగా విచారించ వలసి వున్నవి. సంఘ సభ్యులు సమావేశం ఏర్పాటు చేయాలని కోరినా నిర్లక్ష్యం వారు చేస్తున్నారు. కార్యాలయంలో గుమాస్తాను ఏర్పాటు చేయవలసి వుండగా తన అక్రమములు దాగవని ఏర్పాటు గావిస్తూలేరు.

పై అధికారులు యీ విషయములలో తగిన చర్యలు జరుపాలని కోరుచున్నాను.

హోంగార్డ్సు దళాలకు ఒకే వ్యవస్థ

కేంద్ర సలహాసంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెం 12

దేశంలోని వివిధ చట్టబద్ధ సంస్థల కార్యకలాపాలను సమన్వయ పరచే నిమిత్తం, హోంగార్డ్సు కేంద్ర సలహా సంఘాన్ని ఏర్పాటు చేశారు.

హోంగార్డ్సు దళాలకు దేశవ్యాప్తముగా ఒకే విధమైన వ్యవస్థను రూపొందించాలన్న నిర్ణయాన్ని అనుసరించి ఈ చర్య తీసుకోబడింది. కొద్దికాలం క్రిందట రాష్ట్రాలలో హోంగార్డ్సు దళాలపై యాజమాన్యం వహిస్తున్న అధికారులు ఢిల్లీలో సమావేశమై హోంగార్డ్సు స్థాయీ సలహా సంఘాన్ని ఏర్పాటు చేయాలని సిఫార్సు చేశారు.

ఇంచుమించు అన్ని రాష్ట్రాలలోను చిన్నచిన్న హోంగార్డ్సు దళాలు ఉన్నాయి. అయితే వీటి పేర్లుమాత్రం ఆయా రాష్ట్రాలలో వేర్వేరుగా ఉన్నాయి. చట్టబద్ధమైన స్వచ్ఛంద సంస్థలు మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, మైసూరు, పంజాబ్, బీహారు, పశ్చిమ బెంగాలు, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతాలలో ఏర్పడి ఉన్నాయి. జమ్మూ కాశ్మీర్, రాజస్థాన్, అస్సాం, మద్రాసు, ఒరిస్సా, కేరళ, హిమాచలప్రదేశ్, మణిపూర్, త్రిపురాలు ఈ విషయంలో తగు చర్యలు తీసుకుంటున్నాయి.

స్వచ్ఛంద సంస్థలైన హోంగార్డ్సు దళాలు వరదలు, అగ్నిప్రమాదాలు, భూకంపాలవంటి ఈతిబాధలు, శాంతి భద్రతలకు ప్రమాదకరమైన పరిస్థితులు, ఏర్పడినప్పుడు తగువిధంగా తోడు పడతాయి. గ్రామ ప్రాంతాలలో పనిజేసే సభ్యులు వేరుగాను, పట్టణ ప్రాంతాలలో పనిచేసే సభ్యులు వేరుగాను ఉంటారు. "అస్తిశాంతి భద్రతల రక్షణ, వ్యక్తుల రక్షణ విషయంలో తమకు అప్పగించబడిన విధులను బాధ్యతలను" ఈ సభ్యులు నిర్వర్తించవలసి ఉంటుంది. —...

సహకార వ్యవసాయంపై చర్చాగోష్ఠి

శ్రీ డేచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, డిసెం 12

సహకార వ్యవసాయంతో సంబంధముఉన్న కార్యకర్తలు, రాష్ట్రఉద్యోగుల చర్చాగోష్ఠి హైద్రాబాద్‌లో డిసెంబర్ 17 నుంచి జరుగుతుంది. కేంద్రసమాజవికాస, సహకారమంత్రి శ్రీ యస్.కె. డే చర్చాగోష్ఠిని ప్రారంభిస్తారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ప్రారంభోత్సవానికి అధ్యక్షతవహిస్తారు.

చర్చాగోష్ఠిలో నమూనా కో ఆపరేటివ్ ప్రాజెక్టుల పథకానికి సంబంధించిన విషయాలను చర్చిస్తారు. ఈ చర్చాగోష్ఠిలో చేసేనిర్ణయాలు పథకం నిర్వహణలో కార్యకర్తలకు తోడ్పడుతాయి. సభ్యులు చర్చలు జరపడమే కాక నుహారాష్ట్ర, మైసూరులలోని కొన్ని సహకార వ్యవసాయ సంఘాలను సందర్శిస్తారు. జాతీయ సహకార వ్యవసాయసలహామండలి క్రిందటి నెలలో జరిగిన సమావేశంలో 1961-62 లో 70 నమూనాప్రాజెక్టులను ప్రారంభించాలనే ప్రతిపాదనను ఆమోదించినది. ప్లానింగ్ కమిషన్‌లోవ్యవసాయానికి సంబంధించిన వ్యవహారాలనుచూసే సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ డిసెంబర్ 31 న ఉపసంహారోపన్యాసము చేస్తారు. సమాజవికాస,సహకార శాఖ ఉపమంత్రి శ్రీ బి.ఎస్. మూర్తి అధ్యక్షత వహిస్తారు. ——

అగ్ని ప్రమాదంవల్ల శిశువు దుర్మరణం!

భైరోనిపల్లె, డిసెంబరు 12

వరంగల్ తా॥ భైరోనిపల్లి గ్రామములో ఈమధ్య జరిగిన ఘోరమైన అగ్నిప్రమాదంలో గోగుల మల్లయ్య మరియు అతని తమ్మునివి మొత్తం రెండు ఇండ్లు దగ్ధమైనట్లు తెలియుచున్నది.

ప్రమాదమునకు గురైన ఇంటిలో 7 మాసముల శిశువుకూడా అసువులు బాసినట్లు తెలియుచున్నది. ఆసమయములో అయింటిలో యెవ్వరుగూడా లేరు. ఆయింటిప్రక్కనున్న పెంటగోతిలోనుండి వెళ్ళినమంటలే ఆప్రమాదానికి కారణమైనట్లు పలువురు భావించారు. శ్రీ జి. మల్లయ్యఅనే రైతు యొక్కశిశువుమరియు (ఇరవై వెలు) 20,000 రొక్కంనగదు, ఆ ఘోర ప్రమాదంలో అతని ధాన్యంకూడా దగ్ధమైనట్లు తెలియుచున్నది.

అగ్ని నిర్వాపక సిబ్బందికి తెలియ బరుచగా వారువెంటనేవచ్చి మంటలు ఆర్పుటలో తగు సహాయమునుగూడా జేసిరి. ——

డిగాలీ అల్జీర్స్‌పర్యటన రద్దు

అల్జీర్స్, డిసెం 12

ఫ్రాన్స్‌అధ్యక్షుడు జనరల్ డిగాలీ తన అల్జీరియా పర్యటనలోని చివరి 24 గంటలనూ రద్దు చేసుకొని రేపు మధ్యాహ్నం ప్యారిస్ కు వస్తున్నారని ప్రకటించబడింది.

రాయికల్‌లో వెనుకబడిన తరగతులవారి సమావేశము

జగిత్యాల, డిసెం 12

జగిత్యాల తాలూకా రాయికల్ గ్రామములో రాయికల్ మండలాభివృద్ధి సంఘాధ్యక్షులు గారైన శ్రీ బొమ్మకంటి రామచెంద్రంగారి అధ్యక్షతన ఈమధ్య వెనుకబడిన తరగతుల సమావేశము జరిగినది. ఈ సమావేశములో స్థానికవివిధకులముల ముఖ్యులు యాభయిమంది పాల్గొన్నారు.

ఈ సమావేశమును కరీంనగరం జిల్లా బ్యాక్‌వర్డు క్లాసెస్ కమిటీ మెంబరు శ్రీ వనమాల లక్ష్మణ్ ప్రారంభోత్సవము చేస్తూ యిలా అన్నారు. స్వాతంత్ర్యము సిద్ధించి 14 సంవత్సరములు గడుస్తున్నప్పటికి వెనుకబడిన తరగతులవారు ఆర్థికంగా, సాంఘికంగా, సామాజికంగా ఇంకా బాగుపడలేదన్నారు. ప్రభుత్వము వెనుకబడిన వారి బాగోగుల గూర్చి పలువిధాల తోడ్పడుచున్నది కాని ఈ సహాయమును చాలమంది వినియోగించుకోవటము లేదు అందుకు మనలో సరియైన విద్యా గంధము లేకపోవటమే ముఖ్యకారణము. అభివృద్ధి నిరోధకులు కొందరు యింకెంత కాలము వెనుకబడిన వారికి సహాయ ముచేయ టము; చేసినదిచాలు అని అంటున్నారు. మరొకవంక ప్రభుత్వము వెనుకబడిన వారికి కాకుండా ఆర్థికముగా వెనుకబడిన వారికి సహాయము చేయుటకు తలపెట్టుచున్నది. ఇది చాలా అన్యాయము. స్వాతంత్ర్యమునకు ముందు వెనుకబడినవారు ఏ పని చేసే వారో ఈనాడుకూడా అదే పని (కూలినాలి) చేసి జీవించు చున్నారు. కొంతమంది మాత్రము బాగుపడితే బాగుపడవచ్చు కాని అది అంతచెప్పుకోతగిన మార్పు కాజాలదు. వెనుకబడిన తరగతుల వారిలో తగినంతమార్పురానిదే ప్రభుత్వము మార్పునకు బూనటము చాలా ఆశ్చర్యకరంగా ఉంది. ప్రభుత్వం ఏ దృష్టితో ఈమార్పు చేయబోతున్నదో అర్థము కావటం లేదు. ప్రభుత్వము ఇలాచేసినచో వెనుకబడినవారు ఇంకా వెనుకబడిపోయి భారతజాతికిమాయని మచ్చగా పరిణమించగలదు.

తరతరాలనుండి దుర్భర దారిద్ర్యమును అనుభవించుతూ, అష్టకష్టాలు పడుతూ ప్రజాప్రభుత్వ స్థాపనకుపరితపించుతూ బ్రతికియున్న పేద ప్రజలకేమానిచై ఇంకా పాతిక సంవత్సరాలయినా ప్రభుత్వసహాయమవసరము. కావున ప్రభుత్వము వెనుకబడిన వారి బాగోగులను గూర్చి వెనుకాడకయదాప్రకారం సహాయం కొనసాగించాలని ఆశించారు. సంఘం యొక్క ఉద్దేశములు, ఆశయములు మరయు సంఘస్థాపనఅవశ్యకతగూర్చి వివరించిన తర్వాత ఈదిగువ నుదహరించిన వారు సంఘకార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడినారు.

అధ్యక్షులు:- శ్రీ బొమ్మకంటి రామచంద్రము, ఉపాధ్యక్షులు:- శ్రీ గుర్రం మల్లాగౌడు, కార్యదర్శి:- గన్నారపు బ్రహ్మయ్య: సహాయ కార్యదర్శి శ్రీ గట్టుపల్లి అంజయ్య; కోశాధిపతి:-శ్రీకలకుంట్ల గంగారాం, సభ్యులుగా శ్రీయుతులు యం. వెంకట్రాములు, చెన్న నర్సయ్య, కోల నారాయణ, బొనగాని ముత్తాగౌడు సింగు నారాయణ, బల్లు నర్సయ్య, నీలి గంగారాం, జాల కొమురయ్య, కమ్మరి వెంకట్రాములు, కొడమ్యాల భూమయ్య, మంగలి బీమయ్యగార్లు ఎన్నుకోబడినారు. .....

నేషనల్ డిఫెన్సు అకాడెమీ తరగతులు

అభ్యర్థుల ఎన్నిక నిమిత్తం పరీక్ష

న్యూఢిల్లీ, డిసెం 12

నేషనల్ డిఫెన్సు అకాడెమీలో 1962 జనవరిలో ప్రారంభం అయ్యే తరగతికి అభ్యర్థులను ఎన్నికచేసే నిమిత్తము యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషను 1961 మే 30, మే 31 వ తేదీలలో నిర్ణీత కేంద్రాలలో ఉమ్మడి సైనిక, నౌకాదళ, వైమానికదళ పరీక్షను ఏర్పాటు చేయనున్నదనీ. సమీపంలో ఉన్న రిక్రూటింగు ఆఫీసు, మిలటరీ సబ్ ఏరియా హెడ్ క్వార్టర్సు, లేదా నేషనల్ కాడెట్ కోర్ యూనిట్ నుండి అభ్యర్థులు దరఖాస్తు ఫారాలను ఇతర వివరాలను ఉచితముగా పొందవచ్చునని, మనియార్డరు ద్వారా ఒక రూపాయి సంపి (ఇది దరిమిలాను, తీతంక్రింద జమకట్టబడుతుంది) యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషను "కార్యదర్శి, ధోల్పూర్ హౌస్, న్యూఢిల్లీ"నుండి కూడా దరఖాస్తు ఫారాలు ఇతర వివరాలు తెప్పించుకోవచ్చునని,రక్షణమంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేసింది. ...—

బిస్వాస్ మృతికి పార్లమెంట్ సంతాపము

న్యూఢిల్లీ, డిసెం 12

మొన్న అస్తమించిన కేంద్ర మాజీ కేంద్రీ న్యాయశాఖామంత్రి శ్రీ సి. సి. బిస్వాస్‌కు పార్లమెంట్ ఉభయసభలు నేడు జోహార్లు అర్పించినవి.

ఉభయ సభలలో సభ్యులు ఒక నిమిషంపాటు నిలబడి మౌనంవహించారు.

కలరాకు శాశ్వత పరిశోధనా కేంద్రం

కలకత్తాలో నెలకొల్పి, మంచి వేక్సీన్‌ను రూపొందించాలని భారత వైద్య పరిశోధనామండలి సలహా సంఘ సిఫార్సు: వివిధాంశాల పరిశీలన

హైద్రాబాద్, డిసెం 12

భారత వైద్య పరిశోధనా కౌన్సిల్ కలరా సలహా సంఘం కలకత్తాలో శాశ్వత పరిశోధనా కేంద్రాన్ని నెలకొల్పాలని సూచించినది. పరిశోధనా పద్ధతుల్ని కూడ సూచించినది. ఉత్తమ కలరా వేక్సీన్‌ను రూపొందించడం అవసరమని కూడ సూచించినది.

కౌన్సిల్ సలహా సంఘాలు. ఉప సంఘాలు డిసెంబర్ 8 నుండి 11 వరకూ 9 రోజుల సమావేశాల్ని యిక్కడ ముగింపజేసినవి. తృతీయ ప్రణాళికలో వైద్య ప్రజారోగ్యశాఖలో వివిధ విభాగాలలో పరిశోధనా సమస్యలు చర్చించబడినవి. అంటువ్యాధులు, మానసిక, దంతవైద్య, ప్రసూతి శిశు ఆరోగ్యం, పారిశధ్యం మున్నగు సమస్యలుకూడ చర్చించబడినవి.

పోషణ సరిగా లేకపోవడం వలన వివిధ వ్యాధులు సోకవచ్చునని పేర్కొనబడింది. శాకగా మంచి రంగా పాయిఖానాల్ని ఏర్పాటు చేయాలనీ, కొన్ని పరిశ్రమలలో వచ్చే వ్యాధుల్ని గురించి పరిశోధనలు జరపాలనీ కూడ నిర్ణయించ బడింది. వైద్య కళాశాలలలో వివిధ వ్యాధుల్ని గురించి ప్రత్యేక పరిశోధనలు జరపాలనీ ఆసుపత్రులలో రిజిస్ట్రీలను ఉంచాలనీ కూడ నిర్ణయించ బడింది. ...—

న్యూసు ప్రింటు వినియోగం పెరుగుదల

న్యూయార్కు, డిసెం 12

న్యూస్ ప్రింట్ అవసరం రోజు రోజుకూ జాస్తిఅవటంవల్ల వచ్చే పదేళ్లలో ఉత్తర అమెరికన్ న్యూస్ ప్రింట్ యంత్రాలయాలు తమ ఉత్పత్తిని 30 శాతం అధికం చేయవలసి ఉంటుందని అమెరికన్ న్యూస్ పేపరు పబ్లిషర్స్ అసోసియేషన్ పరిశీలనవల్ల వెల్లడయింది. ఉత్పత్తిలో 90 శాతం ఆధారంగా ఆ అసోసియేషన్ నివేదిక తయారు చేసింది.

తతిమ్మా పదిశాతాన్ని అత్యవసర పరిస్థితులకు రిజర్వులో ఉంచుతారు. ఉత్తర అమెరికన్ యంత్రాలయాల్లో ఏడాదికి కోటి టన్నుల న్యూస్ ప్రింట్ తయారవుతున్నది. దీనిలో సుమారు 83 శాతం పత్రికలకు వినియోగ పడుతున్నది. తతిమ్మా న్యూస్ ప్రింట్‌మీద తక్కువ వెలకు అమ్మే (పేపర్ బ్యాక్) పుస్తకాలు, కామిక్ పుస్తకాలు కరపత్రాలు మొదలైనవి అచ్చువేస్తున్నారు.

వాతావరణం చిత్రపటాన్ని రచించే ఎలక్ట్రానిక్ ప్లాటరు

పూర్తి వాతావరణ చిత్రాన్ని మూడు నిమిషాల్లో రచించగల ఎలక్ట్రానిక్ కంప్యూటర్- ప్లాటర్ యంత్రాన్ని ఇక్కడి అమెరికా జాతీయ వాతావరణ కేంద్రం (ఎన్.ఎమ్.సి.) లో వినియోగిస్తున్నారు. ఇంతవరకు చేతితో వేసే వాతావరణ పటాలకంటే పూర్తి ఉత్తరార్థ గోళ వాతావరణ చిత్రాన్ని ఆయంత్రం 7 రెట్లు వేగంగానూ, ఖచ్చితంగానూ రచించగలదని ఎన్.ఎం.సి. డైరెక్టరు డాక్టర్ జార్జి పి. క్రిస్మన్ అన్నారు. ఆ ఎలక్ట్రానిక్ యంత్రం, మాగ్నెటిక్ టేప్ మీద సంఖ్యారూపంలో ఉన్న వాతావరణ సమాచారాన్ని చదివి డిజిటల్-టు-అనలాగ్ కన్వర్టరు తెలియజేస్తుంది, ఉత్తరార్థగోళంపటంపై ఆటోమాటిక్‌గా రేఖలనుగీచే ప్లాటింగ్ బోర్డును ఆ కన్వర్టరు ఆదేశిస్తుంది. అనలాగ్ కంప్యూటరు పంపిన ఆదేశాలను స్టయిలస్ కలం అమర్చిన ఒక యాంత్రిక "హస్తము" చిత్రపటాలపై గీస్తుంది, ఉత్తరార్థ గోళంలోని 500 వాతావరణ కేంద్రాలపైగా పంపిన సమాచారాన్ని ఎన్ ఎం సి ప్రధానకార్యాలయం టెలి టైపు రైటరు మూలంగా స్వీకరించి ప్లాటరుకు పంపిస్తుంది.

హైదరాబాద్ నగరంలో వెలమ విద్యార్థి హాస్టల్

నిర్మాణకృషి నిర్వహణకుకమిటీ

హైద్రాబాదు, డిసెం 12

హైద్రాబాదు నగరంలో చదువుకొంటున్న పద్మనాయక వెలమవిద్యార్థులకు ఒక హాస్టలును నిర్మించాలని నిన్న రాజా ముత్యంరావుయింట జరిగిన సమావేశంలో నిర్ణయించబడిన వెంటనే రు. 51,000 విరాళాలు ప్రకటించబడినవి. శ్రీ ముత్యంరావు రు. 33,348 యిచ్చారు.

కొల్లాపూర్ కు చెందిన రాజా జగన్నాథరావు అధ్యక్షత వహించిన యీసమావేశంలో మాజీమంత్రి శ్రీ జె.వి. నర్సింగరావు, జె.చొక్కారావు ఎం.ఎల్.ఏ. ప్రభృతులు పాల్గొన్నారు.

జటప్రోలురాజా అధ్యక్షుడుగా జే. వి. నర్సింగరావు: బొల్లిపి కుమార్ రాజా యం. ఆర్. అప్పారావు, ఎం. ఎల్. ఏ. ఖమ్మంజిల్లా పరిషత్తు అధ్యక్షుడు జలగం వెంగళరావు ప్రభృతులతో నిర్మాణకృషిని నిర్వహించడానికి ఒకకమిటీ ఏర్పాటుచేయబడిది.

16-12-60 సా॥ 3-0 గం॥ విడుదల

భారతీయ పురాణాలు నుండి తీయబడిన భక్తిరస చిత్రము

ఎమ్. ఆర్. ఎమ్ ప్రొడక్షన్స్

భక్తిమహిమ (హిందీ)

BHAKTI MAHIMA · भक्ति महिमा · بھگتی

ప్రభాత్ హైద్రాబాద్.

ఆటలు: 3-00, 6-15, 9-30.

మరియు: నాందేడ్, జాల్నా, లాతూర్, ఔరంగాబాద్.

కర్నాటక ఫిలిమ్స్ విడుదల

టెండర్ ప్రకటన

కృష్ణా జిల్లా, ఉయ్యూరు లోని మెస్సర్స్ కె. సి. పి. లిమిటెడ్ నుంచి, నారాయణగూడా లోని ప్రభుత్వ సారబట్టీలకూ, కామారెడ్డిలోని ప్రభుత్వ సారఫ్యాక్టరీకి సరఫరా చేయవలసిన ఒక అతి గ్యాలనుల శుద్ధిచేసిన స్పిరిటును రోడ్డుమార్గంగా రవాణా చేయుటకై సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

పై ప్రదేశాలకు సరుకు చేరవేతకై ఒక గ్యాలనుకు అయ్యేఛార్జి రేటును టెండర్లలో పేర్కొనాలి. లారీలో తడవకు ఎక్కువలో ఎక్కువ ఎన్ని గ్యాలనుల సరుకును ఎక్కించడానికి వీలయ్యేది కూడా తెలుపాలి. బయానాధనం డిపాజిటుక్రింద రూ. 2000/- లను స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాదులో దిగువపద్దుకు జమకట్టి, చలాను తీసికొని, టెండరుతో జతపరచాలి:

ప్రధానపద్దు: ఎస్. డిపాజిట్లు, అడ్వాన్సులు.
సాధారణపద్దు: రెవెన్యూ డిపాజిట్లు.
పద్దు వివరం: బయానాధనం డిపాజిట్లు, నారాయణగూడ సారాబట్టి.

టెండర్లు, 1960 డిసెంబరు 19 వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు దాఖలు చేయాలి.

ఏదైనా టెండరును ఆమోదించడానికి లేదా ఎట్టి కారణం చూపకుండానే అన్ని టెండర్లను నిరాకరించడానికి జనరల్ మేనేజర్ కు అధికారం కలదు.

కంట్రాక్టుకు సంబంధించిన పూర్తివివరాలను, కార్యాలయాలు పని చేసే వేళలలో హైద్రాబాదు, నారాయణగూడలోని ప్రభుత్వ సారాబట్టీల కార్యాలయంలో తెలుసుకోవచ్చును.

(సం.) (మహమ్మద్ ఖఫీర్)
జనరల్ మేనేజరు,
ప్రభుత్వ సారబట్టీలు, నారాయణగూడ,
హైద్రాబాదు-దక్కన్ (ఎ. పి.)

16-12-60 నుండి విడుదల

గగుర్పాటు కలిగించు నృత్యము, శ్రావ్యమైన పాటలతో వినోదమునిచ్చు ఉత్తమ చిత్రము.

అంజలి పిక్చర్స్
రుద